THE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రపత్రిక

4 పేజీలు వెల 1 అణా.

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 168 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారము 18-9-1953

ఆంధ్రప్రభుత్వంలో పనిచేయడానికి వచ్చే ఆంధ్రేతరోద్యోగులకు సంజీవరెడ్డిగారిహామీ

—2 వ పేజీ

ఆంధ్ర రాష్ట్రావతరణ మహోత్సవ సమయంలో
తోరణములకు మొదలుగాగల అలంకరణముల నుపయోగించు
కాగితపు కెంపాలను, జెండీలను (త్రివర్ణములలో)
సి సి లితో వర్కు,
గాంధీకరణం, నెం. 3, లాల్‌బాగ్ రోడ్డు,
విజయవాడ-2. లేక బెంగుళూరు-2.
ఫోన్: నెం. 400 ఫోన్: నెం. 8000

ప్రకాశంగారు ప్రజాసోషలిస్టుపార్టీతో సంబంధం తెంచుకోడానికి కార్యవర్గ అభ్యంతరం

వివిధపక్షాలనుకూడదీసిఆంధ్రలో మిశ్రమ మంత్రివర్గాన్ని స్థాపించదలుచుకుంటే కొత్తనాయకునిఎన్నికజరగాలనితీర్మానం

పంతులుగారుఅనుసరించదగినమూడుమార్గాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: ఆంధ్రలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వ నాయకత్వం వహించడానికి వీలుగా ప్రకాశం పంతులుగారిని పార్టీ బాధ్యతలనుంచి విడుదల చేయ నిరాకరిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ దేశీయ కార్యవర్గం నేడు తీర్మానించింది.

అయితే, నూతనరాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రాతిపదికపై స్థిమితమైన ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా ఇతర పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వంలో చేరడానికి ప్రజాసోషలిస్టు పార్టీ సంసిద్ధంగా వున్నదనీ, అటువంటిదానికి కాంగ్రెస్ పార్టీ కనక అనుకూల్యం చూపితే ఆ విధంగాచేరే పార్టీల సభ్యులంతా కలిసి తమ నాయకుని ఎన్నుకోవాలనీకూడా తీర్మానంలో తెలియచేశారు

తీర్మానం పూర్తిపాఠం ఈ విధంగా వుంది ప్రకాశం పంతులుగారు కాంగ్రెస్ అధ్యక్షునితో తమ సంప్రతింపుల గురించి సమర్పించిన నివేదిక కార్యవర్గం విన్నారు. ఆంధ్రలో స్థిమితమైన ప్రభుత్వానికి నాయకత్వం వహించేందుకుగాను ప్రకాశం పంతులుగారు ప్రజాసోషలిస్టువారితో సంబంధం వదులుకోవాలనే మూడవ షరతు కార్యవర్గం నిశ్చితమైన అభ్యంతరం చెపుతున్నారు. కార్యవర్గం దృష్టిలో ఏ ఏర్పాటునైనా పార్టీ బాధ్యతల నుంచి విడుదల చేయడము కేవలం వ్యక్తిపై ఎన్నడూ వుండదు. అటువంటి దానిని కూడ పరిశీలించరు. ఆంధ్రలో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకాశంపంతులుగారికే వదిలిపెట్టడమైంది. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తున్నారు.

నూతన రాష్ట్రం ప్రజాస్వామ్య ప్రాతిపదికపై స్థిమితమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఇతర పార్టీలతో సహకరించడానికి కార్యవర్గం విముఖంగా లేదు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగేపక్షంలో ఆ సంకీర్ణప్రభుత్వ నాయకునిని, అది ఏర్పడడానికి సహకరించే అన్నిపార్టీలూ ఎంచుకోవలసి వుంటుంది.

మూడే మార్గాలు

సహకారాంతరం ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఆచార్య జె. బి. కృపలానీ తీర్మానాన్ని వివరిస్తూ ఇల్లా అన్నారు: "ప్రకాశం పంతులుగారి నిదర్శనకు వదిలివేదామనిపిస్తే ఆయన అనుసరించదగిన మార్గాలు మూడే వున్నాయి (1) పరిస్థితిని పరిశీలించిన మీదట కాంగ్రెస్‌తో కలుసుకోవలసి చేరడానికి తరుణం రాలేదని చెప్పవచ్చు (2) అంగీకృత కార్యక్రమం

(2 వ పేజీ చూడుడు)

కేరళ రాష్ట్రప్రభుత్వ భవిష్యత్తు

ప్రజాసోషలిస్టుల వైఖరిపై తర్జన భర్జనలు

తిరువనంతపురం, సెప్టెంబరు 16: తిరువాంకూరు-కొచ్చిన శాసనసభలో కాంగ్రెసుకు మెజారిటీ లేకుండా పోవడంతో, రేపు 22-వ శాసనసభ సమావేశమైనప్పుడు ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు 10 మందీ ఏ మార్గం తొక్కుతారా అన్నది ఇప్పుడు తర్జన భర్జనలలో వున్నది రాష్ట్రీయ ప్రజాసోషలిస్టు కార్యవర్గం తమ భవిష్యద్విధానాన్ని నిర్ణయించుటకు నెందుకు శుక్రవారం వాడు సమావేశమవుతోంది

ప్రజాసోషలిస్టుల ముద్దు పంపాయించడానికి కాంగ్రెసు వారితిరస్కరణ తూగడేదు. కేవలం వామపక్షాల సమితివారు సమక్షి కార్యక్రమం ఆధారంగా సమిష్టి ప్రతిపాదనలపక్షంగా వుండాం రమ్మని ప్రజాసోషలిస్టులను కోరారు

ఇరాక్‌లో మంత్రివర్గ ప్రతిష్టంభన పరిష్కారం

పార్లమెంటు ప్రజాసభాధ్యక్షుడు మహమ్మద్ ఫాదిక్ జమాలీ నాయకత్వాన ప్రభుత్వం

బాగ్దాద్, సెప్టెంబరు 16: ఇరాక్ రాజు ఫైసల్ నేడు డా॥ మహమ్మద్ ఫాదిల్ జమాలీని దేశంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా అర్థించారు. తాయన ఇరాక్ పార్లమెంటు ప్రజాప్రతినిధి సభ అధ్యక్షుడుగా వుంటున్నారు

ఇంతవరకు ఇరాక్ ప్రధానిగా పనిచేస్తున్న జనరల్ ఎస్. ముద్ ఫాయ్ ఇచ్చిన రాజీనామాను నేడు రాజుగారు అంగీకరించినట్లు తెలుస్తున్నది. తాముద్ ఫాయి దేశంలో మైనారిటీ ప్రభుత్వాన్ని నడుపుతూ సెప్టెంబరు 1 వ తేదీనాడు పార్లమెంటులో మెజారిటీ పక్షంవారి నాయకుడు జనరల్ నూరీఎల్ పయ్యాద్ ప్రభుత్వాన్ని నిర్మించేందుకు వీలుగా తన రాజీనామాను యిచ్చారు జనరల్ నూరీ అనారోగ్య కారణాలవల్ల ప్రభుత్వ నిర్మాణాన్ని విరమించుకున్నారు అందువల్ల రాజు జమాలీని ఆర్థించారు

జమాలీ అయిదారుగురు ఇరాక్‌కు విదేశాంగమంత్రిగా పనిచేశారు. ఈ రాత్రిలోగా ఆయన తన ప్రభుత్వంలో ఎవరెవరిని మంత్రులుగా తీసుకోవాలో నిర్ణయించి, రేపు కొత్త ప్రభుత్వం లో స్వతంత్రులు, యువకులు మంత్రులుగా వుండగలట్లు తెలుస్తున్నది

కెయిరో రక్షణచర్యలు

ఈజిప్టు అధ్యక్షుడు జనరల్ నజీబ్ నిన్న దేశద్రోహులను గురించి మాట్లాడిన అనంతరంనుంచి కెయిరో మిలటరీ స్థావర్గాలు రక్షణ సంబంధమైన చర్యలు మరీ కట్టుదిట్టం చేశారు ఇక ఈ దేశద్రోహులను శిక్షించడానికని ఏర్పాటయిన విప్లవ న్యాయస్థానం వారికి మరణశిక్ష విధించే అధికారాన్నూడా పున్నట్లు అత్యవసరాజ్ఞ ప్రకటిస్తున్నది.

వర్షియారాజు మకుటాభిషేకం

పర్షియారాజు రాజప్రాసాదంలో కిరీటాభిషేకం జరపబడినందిగా జహేదీ ప్రభుత్వానికి విశేషములు మీద వివరములు వస్తున్నాయి. అయితే, ఇది ఈ సంవత్సరం జరగదని, వచ్చే సంవత్సరంగాని, ఆ వచ్చే సంవత్సరంగాని, లేకపోతే మరి ఎప్పుడైనాగాని జరవచ్చునని తెలుస్తున్నది ఇది ఎప్పుడు జరిగినా ఆ సంవత్సరంలో ఆగస్టు 19 తేదీ నాడు జరుగుతుంది రాచరికవాదులు మొహమ్మద్ రజా పహ్లవీకి ఇదిగాబట్టి ఆ రోజున జరుగుతుంది అని జహేదీ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

"షేక్ అబ్దుల్లా ఎడారిలో ఇప్పట్లో జరగదు"

—బక్షీగులాం ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబరు 16: షేక్ అబ్దుల్లాపరిస్థితులు మారేటంతవరకూ బందీఖానాలోనే వుంటారనీ, ఆయన ఇప్పుడు విడుదలచేయడం సంస్థానక్షేమానికి మంచిదికాదనీ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ ఇవ్వాళ అన్నారు.

అఖిల జమ్మూ-కాశ్మీర్ మహాసభ ప్రతినిధుల సమావేశం తమ మంత్రివర్గంలో విశ్వాసం వెల్లడిస్తూ చేసిన తీర్మానంపై ప్రసంగిస్తూ ఆయన ఈ మాటలన్నారు.

అబ్దుల్లా ప్రధానిపదవికి తగడనిపించారు తోటి మంత్రులముకూడా ఏమీ చేయలేకపోయినందున పరాజయంలో వారికికూడా భాగం వుంది పైగా

(2-వ పేజీ చూడుడు)

ఫ్రెంచి పోర్చుగీస్ స్థావరాలను సైనికాశ్రయాలుగాచేస్తేగట్టిచర్య

—నెహ్రూ తీవ్ర హెచ్చరిక

"న్యూఢిల్లీ సెప్టెంబరు 17: దేశంలోవున్న విదేశీ స్థావరాలనుగురించి మాట్లాడుతూ, ప్రపంచంలో గనుక యుద్ధం అంటూ సంప్రాప్తం అయితే వీటిని ఎప్పుడూ ఇండియా యుద్ధ స్థావరాలుగా మారనీయదని నెహ్రూ ఈ సందర్భాన నేడు ప్రజాసభలో స్పష్టం చేశారు అట్టి సందర్భాలలో ఈ స్థావరాలను యుద్ధస్థావరాలుగా మారిస్తే మనం ఆ ప్రయత్నాన్ని అరికట్టడానికి గట్టి చర్య తీసుకొని తీరవలసిన అగత్యం కల్గుతుందని కూడా ఆయన విశదంచేశారు

"కాంగ్రెసుసభ్యుడే ఆంధ్రముఖ్యమంత్రి"

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ ఏకగ్రీవ తీర్మానం: ఇప్పటివరకు సంజీవరెడ్డిగారు జరిపిన చర్యలకు ఆమోదం

మదరాసు, సెప్టెంబరు 17, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్నరాత్రి ఇక్కడ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ కార్యాలయంలో సమావేశమై "కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యుడు ముఖ్యమంత్రిగ వుండాలని" ఏకగ్రీవముగ తీర్మానించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షతవహించారు.

"ఇంతవరకు ఆంధ్ర రాష్ట్రంలో స్థిరమైనప్రభుత్వ స్థాపన సందర్భమున ఆంధ్ర శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడుగ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తీసుకొనినదర్యలను" కార్యవర్గం ఆమోదించింది

"కాంగ్రెసు అధిష్ఠాన వర్గము వారు ఆమోదమునకు లోబడి ఆంధ్రలో సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమగు చర్యలను తీసుకొనుటకు కార్యవర్గము శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి అధికారం కూడా యిచ్చింది"

"ప్రకాశంగారిని ప్రజాసోషలిస్టు పార్టీనుండి విడుదలచేయకుండా నూ ఆంధ్రలో స్థిరమైన ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెసు పార్టీలో వారిని సహసభ్యుడుగ చేరనివ్వకుండానూ." ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గము చేసిన నిర్ణయమునుగురించి కూడ కార్యవర్గం చర్చించినట్లు తెలుస్తున్నది

ప్రజాసోషలిస్టు పార్టీవారి తీర్తాసంబంధ్యమ్మా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం యేమి చేయగలదనగా కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రదేశ్ కాంగ్రెసు సంఘము వారికి ప్రజాసోషలిస్టు పార్టీవారి నిర్ణయంతో యెట్టి సంబంధమూ లేదని" అన్నారు

అంధ్రా కాంగ్రెసు వారు లలో ప్రబలముగా వ్యతిరేకత పుట్టుచున్న అభిప్రాయమును బట్టి పిరందరికి ప్రకాశంగారు తిరిగివచ్చి కాంగ్రెసులో చేరితే బాగుండునని ఉన్నట్లు తోస్తున్నది. "కార్యవర్గంలో ప్రతి ఒక్కరూ ప్రకాశంగారు కాంగ్రెసులో చేరితే బాగుంటుందని అనుకుంటున్నారు" అని ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి పత్రికా ప్రతినిధులతో చెప్పారు

ఇందుకు ఒక వేళ ప్రకాశం గారికి యిష్టంలేకపోతే ఆయన ఆంధ్ర దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం యేర్పడ్డం దుకు వీలుగ కాంగ్రెసు శాసన సభాపక్షం లో చేరితే అది కూడా కార్యవర్గంవారికి యిష్టమైన విషయం గానే వుంటుందని మరి ఒక కాంగ్రెసు వాది అన్నారు

శ్రీ ప్రకాశం పంతులుగారికి ముఖ్యమంత్రి కావాలని వుంటే కనీసం శాసన సభా కాంగ్రెసు పక్షంలో చేరితే అది సాధ్యమౌతుందని కార్యవర్గం భావిస్తున్నట్లు తోస్తున్నది

ఆంధ్ర దేశంలో ప్రభుత్వ నిర్మాణం గురించి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము తీసుకొన్న తీర్మానాన్ని అంగీకరించింది

"ఆంధ్రదేశములో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శాసన సభా కాంగ్రెసు పక్షనాయకుడుగ అవలంబించిన చర్యలన్నింటినీ ఈ సంఘం ఆమోదిస్తున్నది."

"అంతేగాక రాష్ట్రంలో విశ్వసనీయ ప్రభుత్వానికి కాంగ్రెసు శాసన సభా పక్షమునకు చెందిన సభ్యులే ప్రధానిగ వుండాలని ఈసంఘంభావిస్తున్నది."

"కాంగ్రెసు అధిష్ఠాన వర్గము వారి ఆమోదానికి లోబడి రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమైనట్టి అన్ని చర్యలు తీసుకొనుటకు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షునికి ఈ సంఘం పర్యవసాన అధికారాలను ఇస్తున్నది"

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తిరిగి ఆంధ్రరాష్ట్రం శాస్త్రీయ రాజధాని కర్నూలులో సెప్టెంబరు 30 తేదీన సమావేశమవుతుంది,

రాష్ట్రీ ఆర్థికమంత్రి ఇంట దొంగతనం

పోలీస్ కుక్కల ద్వారా దర్యాప్తు

మదరాసు, సెప్టెంబరు 17 మదరాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారియింట్లో మౌంట్ రోడ్డు నందు నిన్నరాత్రి ఎవరో 6 పూల తోట్టెలను దొంగిలించుకొని పోయారని పోలీసులకు ఫిర్యాదు యివ్వబడింది - ఇదివరకు వారియింట్లో పెద్ద చేతిగడియారము ఎవర్ సిల్వర్ పాత్రలు కూడా పోయాయని వారు తెలిపారు. పోలీసులు యిలా చోరీల విషయమై ఆ మూలకి తీయటానికి పోలీసు కుక్కలను యిందుకు నియమించి దర్యాప్తు చేస్తున్నారు

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ ఏకగ్రీవ తీర్మానం: ఇప్పటివరకు సంజీవరెడ్డిగారు జరిపిన చర్యలకు ఆమోదం

మదరాసు, సెప్టెంబరు 17, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్నరాత్రి ఇక్కడ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ కార్యాలయంలో సమావేశమై "కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యుడు ముఖ్యమంత్రిగ వుండాలని" ఏకగ్రీవముగ తీర్మానించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షతవహించారు.

"ఇంతవరకు ఆంధ్ర రాష్ట్రంలో స్థిరమైనప్రభుత్వ స్థాపన సందర్భమున ఆంధ్ర శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడుగ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తీసుకొనినదర్యలను" కార్యవర్గం ఆమోదించింది

"కాంగ్రెసు అధిష్ఠాన వర్గము వారు ఆమోదమునకు లోబడి ఆంధ్రలో సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమగు చర్యలను తీసుకొనుటకు కార్యవర్గము శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి అధికారం కూడా యిచ్చింది"

"ప్రకాశంగారిని ప్రజాసోషలిస్టు పార్టీనుండి విడుదలచేయకుండా నూ ఆంధ్రలో స్థిరమైన ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెసు పార్టీలో వారిని సహసభ్యుడుగ చేరనివ్వకుండానూ." ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గము చేసిన నిర్ణయమునుగురించి కూడ కార్యవర్గం చర్చించినట్లు తెలుస్తున్నది

ప్రజాసోషలిస్టు పార్టీవారి తీర్తాసంబంధ్యమ్మా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం యేమి చేయగలదనగా కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రదేశ్ కాంగ్రెసు సంఘము వారికి ప్రజాసోషలిస్టు పార్టీవారి నిర్ణయంతో యెట్టి సంబంధమూ లేదని" అన్నారు

అంధ్రా కాంగ్రెసు వారు లలో ప్రబలముగా వ్యతిరేకత పుట్టుచున్న అభిప్రాయమును బట్టి పిరందరికి ప్రకాశంగారు తిరిగివచ్చి కాంగ్రెసులో చేరితే బాగుండునని ఉన్నట్లు తోస్తున్నది. "కార్యవర్గంలో ప్రతి ఒక్కరూ ప్రకాశంగారు కాంగ్రెసులో చేరితే బాగుంటుందని అనుకుంటున్నారు" అని ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి పత్రికా ప్రతినిధులతో చెప్పారు

ఇందుకు ఒక వేళ ప్రకాశం గారికి యిష్టంలేకపోతే ఆయన ఆంధ్ర దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం యేర్పడ్డం

ఇంకా యుద్ధం చేస్తున్న ధోరణిలోనే కొరియా సమావేశం జరగరాదు'

—ప్రధాని నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 ప్రపంచ సమస్యలు త్వరలో పరిష్కార మవుతవన్న విషయమై సందేహాలు పెరుగుతున్నవని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో విదేశీ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ చెల్లడించారు

పరిష్కారం బొత్తిగా మందగదని చెప్పనక్కరలేదు, ఈ జాతిప్రజల, రాజకీయ పక్షాల ధోరణి చూస్తుంటే ఏదయినా జరగవచ్చు నని పిస్తున్నది ఇప్పటికే రోజుల్లో మరికొంత ఉత్తమ లక్షణాలేవీ లేకుండా కేవలం మతోన్మాదం విజృంభించినటుగా, ఇప్పుడు ఆవేశాలు పెరిగిపోతున్నవి ఇక్కడ కొరియా రాజకీయ సమావేశం ఏవిధంగా జరగాలి అన్న తర్జన భర్జనలు జరిగినవి సంయుక్త బల్ల (రౌండ్ టేబుల్) దగ్గర మాట్లాడాలా, కోలబల్లమీదనా, పలకల బల్లమీదనా అని వాదోపవాదాలు జరిగినవి జరిగేదీ ఏ బల్లదగ్గరనయినా (ఏ పద్ధతిలోనయినా) అందులో పాల్గొనేవారు ఏ ఉద్దేశంలో పాల్గొంటారు అన్నదే అసలు ప్రధాన మయినది ఇంకా యుద్ధం చేస్తున్నట్టు ధోరణిలో జరిపితేమాత్రం ఫలితం భిన్నంగా ఉండగలదు"అని ఆయన హెచ్చరించారు

ఆసియా సమస్యమీదనే ఆసియా ప్రజాభిప్రాయానికి తిరస్కారం

కొరియా సమావేశంలో ఇండియా పాల్గొనాలన్న ప్రతిపాదనపై రాజకీయసంఘం వోటింగునుగురించి ప్రసావిస్తు పండిత నెహ్రూ ఒక సూటిప్రశ్న వేశారు "ఆసియా సమస్య అయిన కొరియా విషయంలో చెలాయించే కావలసింది ఆసియా ప్రజల అభిప్రాయమా, లేక దానితో ఎంతమాత్రమూ సంబంధంలేదని ఇతర ప్రాంతాల అభిప్రాయమా?" అని ఆయన ప్రశ్నించారు.

"ఆ సమావేశంలో పాల్గొనాలనే ఇండియా కోరలేదు ఇండియాకూడా పాల్గొంటే మంచిదని కొన్ని దేశాలు ప్రతిపాదించినవి. దానిని బాబాపుగా యాభయ్యవ ఆసియా యాభయ్యయారూపూ ఆమోదించినవి కాని కొన్ని అమెరికన్ రాజ్యాలు ప్రతిఘటించటంవల్ల కావలసిన సంఖ్యాబలం లభించలేదు అది అర్థంగా ఆసియాసమస్య ఇందులో ఆసియా ప్రజల అభిప్రాయాన్ని తిరస్కరించటం ఉచితమేనా?

కాని ఈ విషయాన్ని చాలా అగ్రరాజ్యాలు కూడా గుర్తించినట్లులేదు ఆసియా దేశాలను ఇంక ఎంతమాత్రమూ ఉపేక్షించ వీలులేదని, ఆసియా అంతటిలోనూ విప్లవాత్మకమైన మార్పులు వచ్చినవనీ వారు గుర్తించినట్లులేదు వీటిని గ్రహించకపోతే ప్రస్తుత ప్రపంచాన్ని సరిగా అర్థంచేసుకోవటం అసాధ్యం

చైనా సభ్యత్వం

ఇప్పుడు సమితిలో చైనాకు స్థానం ఇవ్వటమన్నది పోటీ రాజకీయాలలో చిక్కుకునిపోయి ఉన్నది ఫారోజా ప్రభుత్వ నిర్ణయం ఏదయినా అమలు జరుగుతుందని ఎవరయినా హామీ ఇవ్వగలరా? అది లేనప్పుడు, చైనాతరఫున మాట్లాడే హక్కులేనివారిని చైనా ప్రతినిధిగా నిలబెట్టటంలో అర్థం ఏమిటి?

చైనా కొరియా రాజకీయ విషయమై కొన్ని ఎదురు ప్రతిపాదనలు చేసింది సమావేశంలో మరికొంతకుంది పాల్గొనబడుతున్నదికాదు అక్కడి సమస్య తటస్థ దేశాలను పిలిచి విస్తరిస్తూ, లేదా అన్నదే తటస్థ దేశాలంటే చైనా ప్రయోజనాలను పద్దుబాటు చేయగలదని ఆశించబడుతున్నది అని ఆయన వివరించారు.

దక్షిణ ఆఫ్రికా సమస్య

దక్షిణ ఆఫ్రికాలోని జాతి భేద ధర్మాన్నిగురించికూడా నెహ్రూ ఈ సందర్భంలో మాటలాడారు ప్రస్తుతం కొన్ని కొన్ని ముఖ్యమైన సమస్యలు అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఉత్పన్నమై, ఈ దక్షిణ ఆఫ్రికా జాతి వివక్షతనుగూర్చిన సమస్యను సమాధానపరిచి చేపినట్లు కన్పించడమ్లు కానీ ఈ సమస్య ప్రపంచాన్ని కదిపివేసే ప్రధాన సమస్యల్లో ఒకటిఅన్న సంగతిని ఎవరు ఎన్నడూ విస్మరించరాదు ఈ జాత్యహంకార మార్గాన్ని అధారం చేసుకొని, ఒకజాతి తనతరమైన జాతులను బానిసలుగా చూస్తూవుంటే ఐరోపా నుంచి వచ్చిన కొంతమంది తెల్లజాతిజనం ఉత్తమజాతివారని, తక్కిన వారుకాదని భావిస్తూవుంటే, ఇట్టి ఆధిక్యభావాన్ని పెంచుకొని, ఆసియాలో, ఆఫ్రికాలో బహుళజనం మీద తమ ఆధిపత్యాన్ని స్థిరంచేసుకోవాలను కలలు కంటూవుంటే, ఈ కలలను ఈ భావాలను, ఈమహాసా అధిక్యతలను తుదముటగా పోరాటం

(2-వ పేజీ చూడుడు)

రష్యాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: రష్యా సర్వ సాధారణమైన వాణిజ్య సమూహాన్ని కుదుర్చుకోడాన్ని గురించి ఇప్పుడు అదేశం ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ టి. కృష్ణమాచారిగారు నేడు పార్లమెంటు ప్రజాసభలో ప్రశ్నలకు సమాధానంఇస్తూ చెప్పారు.

ఐరోపా రాజ్యాలకు అమెరికా అణ్వస్త్రాలు ఇవ్వదు

వాషింగ్టన్, సెప్టెంబరు 16: అమెరికా తన మిత్రరాజ్యాలకు అణ్వస్త్రాలను పంపించుటగాని, ఎగుమతి ఇవ్వటంగాని చేయదని బిజెట్ బోర్డర్ ప్రభుత్వం రక్షణశాఖ ఉద్యోగులకు నేడు పలికిచేశారు.

ఇందుకు పరస్పరా సమస్యలు, రక్షణ సంబంధి నియమాలు కారణాలని, అందువల్ల ప్రస్తుతానికి అమెరికా అట్లాంటిక్ మండలంలోని తన మిత్రరాజ్యాలయిన బ్రిటన్, ఫ్రాన్సు అదిగాగల దేశాలకు ఈ అస్త్రాలను సప్లయి చేయడం పడదని ఈ ఉద్యోగులు చెబుతున్నారు

సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమైనట్టి అన్ని చర్యలు తీసుకొనటానికి ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షునికి ఈ సంఘం పర్యవసాన అధికారాలను ఇస్తున్నది"

న్యాయబద్ధమైన జాతీయ వాదస్నసమితిబలపర్చాలి

నిస్పృహకు, దౌర్జన్యానికి దారితీసే మార్గాలు అనుసరించరాదని శ్రీమతి విజయలక్ష్మి ఉద్బోధ

న్యూయార్కు, సెప్టెం 15: "ప్రపంచంలో విజృంభిస్తున్న జాతీయవాదపు న్యాయబద్ధమయిన కోర్కెలను సంతృప్తికరంగా పరిష్కరించటానికి మనం ప్రయత్నించి తీరాలి అంతేకాని ఇంకా నిరాశను కలిగించి దౌర్జన్యాలకు దారితీసే మార్గాలను అనుసరింద ప్రయత్నించకూడదు" అని ఐక్యరాజ్య సమితి నూతన అధ్యక్షురాలు విజయలక్ష్మి పండిట్ నేడు సమితి సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించింది.

(ఈమె ప్రసంగంలో కొంత విస్తృతపరచబడ్డది)

ఇంకా ఆమె ఈకింది హెచ్చరికను చేసింది

"జాతి వైరుధ్యాలకు పరిష్కార మార్గాలను అన్వేషించి, చట్టాలు న్యాయాలను, పద్ధతిప్రకారము జరుగుతున్న జాతి విప్లవమును ప్రతిఘటించి పోరాడాలి ప్రపంచంలో ఎక్కడ దారిద్ర్యముంటే, అక్కడ జాతివిరోధాలను తొలగించటానికి ప్రయత్నించి, సంపద, సమృద్ధి అనేవి సర్వత్రా ఉండవలసినవే కాని, అక్కడక్కడ మాత్రమే ఉండి పొద్యంకాదని నిరూపించాలి ఇంకా బలవత్తరమయిన ఆయుధాలను కనిపెట్టటానికి బదులుగా, ఉన్న ఆయుధాలను వ్యవస్థీకరించటానికి ప్రయత్నించాలి శాంతిస్థాపనలో సహకరించి, ప్రపంచ ప్రజల జీవనస్థాయిని అభివృద్ధిచేయ ప్రయత్నించాలి వీటిలో మనం కొన్నిటిని పాటించినా, సమితి పట్ల మనకుగల పెంపుకున్న సమ్మకాలను బలపరిచిన వాళ్లమవుతాము"

భారత రాష్ట్రపతి అభినందన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: విశ్వరాజ్యసమితి అధ్యక్షురాలికి ఎన్నిక అయినందుకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఒక సందేశం పంపారు ఆమె ఎన్నిక భారతదేశానికి పెద్ద గౌరవమని ఆయన అందులో తెలియజేశారు.

సింహళం విజయలక్ష్మి పండిట్ ఎన్నికకు చాలా సంతోషిస్తున్నదనీ కొలంబోలో ప్రభుత్వాధికారులు, ప్రతిపక్షపక్ష నాయకులు అభినందించారు.

'ప్రజలస్వాతంత్ర్యవాంఛ ఫలిస్తేనే ఇండోచైనాలో శాంతి సాధ్యం'

వియత్మిన్ బలాలతో పోరాటంవల్ల లభ్యంకాదని కాంబోడియా ప్రధాని

పారిస్, సెప్టెంబర్ 16: "ఆసియాలోనూ, ఇండోచైనాలోనూ శాంతిలభించాలంటే అది సంపూర్ణయుద్ధం కొనసాగించటంవల్ల సాధ్యపడదనీ అప్రాంతాల స్వాతంత్ర్య వాంఛ సఫలమై ప్రజలజీవితస్థితులు అభివృద్ధికావటంమీదనే అదిఆధారపడినదనీ మేమూ ఆసియాలోని కొన్ని తటస్థదేశాలూ నిశ్చయిస్తున్నవి" అని కాంబోడియా ప్రధాని సిహనూక్ నేడు కాంబోడియా రాజధానిలో ఉద్ఘాటించారు

కమ్యూనిజాన్ని జలప్రయోగం ద్వారా కాంబోడియాలో స్థాపించటానికి ప్రయత్నాలు జరక్కపోయి పట్టయితే, మేము వియట్మిన్‌లపైన జరిగే పోరాటంలో పాల్గొనేదేలేదు అని సిహనూక్ ఇటీవలచేసిన ప్రకటనమీద స్పందించి, అమెరికన్ పత్రికలు చేసిన విమర్శలకు జవాబిస్తూ సిహనూక్ పైవిధంగా ఉద్ఘాటించారు

అయన అభిమర్శలకు తూలిచిధంగా జవాబిచ్చారు.

"కమ్యూనిస్టులు కాకి చేయకపోతే పోరాటంలో మేము పాల్గొనేది లేదని చెపుతూ, దేశకూటమి చెప్పి ఉన్నాను మాకు స్వాతంత్ర్యం లభిస్తే అది వియట్మిన్‌లలో విభేదాలు కలిగిస్తుందని చెప్పి ఉన్నాను అంతేకాక, లావోస్ వియట్నాంలలో మాకు ఒప్పందాలు లేకుండా మాసేనలు ఆప్రాంతాల్లో ఎట్లాపోరాడకని? కనీస దేశం విడిచి బయటపోరాడేశక్తిమాకూ మేనకలేదు

అమెరికా బెదిరింపు

"అమెరికా ఫ్రాన్సులు కాంబోడియాకు ఆర్థిక సైనికసహాయం కట్టిపెట్టే ప్రమాదం బెదిరిస్తున్నట్లు తోస్తున్నది అయితే మాకు విదేశాలనుంచి సహాయం కన్నా స్వాతంత్ర్యమే ఎక్కువ బాంధవ్యం "టోంకిను ఖాల్లో వియట్మిన్‌లపెద్దదాడి ప్రారంభించటానికి సిద్ధంగా ఉన్నట్లు ఫ్రెంచి సైనికశాస్త్రాలయం నేడు ప్రకటించింది ఈప్రాంతంలో కమ్యూనిస్టులు గెలిస్తే అన్నయానియాలో వారికి తిరుగు ఉండదని ఆ ప్రకటన హెచ్చరిస్తున్నది

వరద బాధితులకు విరివిగా సహాయం

నెహ్రూ విజ్ఞప్తి

"ఆంధ్రదేశంలోని గోదావరికి ఇటీవలనే వరదలు వచ్చి ఆ ప్రాంతంలో చాలా భాగానికి మహావిపత్తు సంభవించింది. అక్కడి ప్రజల ఆస్తికి విపరీతమైన నష్టం సంభవించినట్లు, ప్రజలు అనేక కష్టాలపాలైనట్లు వార్తలు వస్తున్నవి. అక్కడి ప్రజల సహాయానికి భారీ ఎత్తున పూనుకొనవలసిన అవసరం యేర్పడింది.

ఎంతో సహాయం అత్యవసరంగా చేయవలసి వున్నది. చేస్తాం. ఇందుకు వుదారంగా విరాళాలివ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధాని జాతీయ సహాయ నిధికి ఈ విరాళాలు పంపించాలి. గోదావరి వరద బాధితుల సహాయ కార్యక్రమానికి తాము పంపించే విరాళాలు ఖర్చుపెట్టాలని భావించేవారు ఆ విధంగా విరాళాలతోపాటు పేర్కొనవచ్చు. మద్రాసు రాష్ట్ర గవర్నరుకు, ఆంధ్ర వ్యవహారాల ప్రత్యేకోద్యోగి శ్రీ సి ఎమ్ త్రివేదిగారలకుకూడా ఈ విరాళాలు పంపిందవచ్చు."

—జవహర్లాల్ నెహ్రూ.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ భాద్రపద శు॥ దశమి 1953 సం॥ సెప్టెంబరు 18 శుక్రవారం శు॥ దశమి రా॥1-35పూ॥ వ॥ 8-27వర్జ్యం రా॥ 11-6 ల 12-38 వ.

శు॥ ఏకాదశి సెప్టెంబరు 19 శనివారం శు॥ ఏకాదశి రా॥ 11-20 ఉ॥ వ॥ 2-35 వర్జ్యం సా॥ 6-8 ల 7-37 వ.

ఆంధ్రపత్రిక

ఒకవేళయది యొసరించిన వరవడి ముద్రించుము తన మనలను గగిశా కొరకుండ కనిపేయుటకై తరాయుటకు కరమదర్శకరణం కెంపై-(మహారాష్ట్రము)

శ్రీ విజయ సం॥ భాద్రపద శు॥ దశమి

శుక్రవారం

సమితి అధ్యక్షత

ఐక్యరాజ్యసమితి అష్టమ వార్షిక సమావేశ అధ్యక్షస్థానానికి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ఎన్నికతథ్యమని క్రిందటి సమావేశమప్పుడే తేలిపోయింది. కొరియా రాజకీయ సమావేశ సభ్యత్వంవిషయమై పట్టుబట్టక భారతదేశం అమెరికాను ఒక విపత్కర పరిస్థితి నుండి కాపాడడంతో అగ్ర రాజ్యాలు శ్రీమతి విజయలక్ష్మీ లభ్యర్థిత్వాన్ని బలపరచగలవని స్పష్టమైంది.

ఈగా రవం భారతదేశానికి రెండు సంవత్సరాల క్రితమే జరుగవలసివుండెను. అప్పుడూ కొరియాయుద్ధంలో భారత ప్రభుత్వం అనుసరించిన తటస్థ విధానమే అడ్డువచ్చింది. ఐక్యరాజ్య సమితిలో అచంచల విశ్వాసంకలిగి, సమితి ప్రణాళికను శాయశక్తులా అమలు జరపడానికి ప్రయత్నిస్తున్న కొద్ది రాజ్యాలలో భారతదేశం ఒకటి. ఐక్యరాజ్యసమితి ఏర్పడి సన్నత్నించి ఆ సంస్థను శక్తివంతంచేసి ఆ సంస్థనిర్ణయాలకు తిరుగులేకుండావుండాలని భారతప్రభుత్వం చేసినకృషి జగద్విదితం.

కాశ్మీరువిషయంలో భారత ప్రభుత్వప్రవర్తన సమితి పట్ల భారతదేశానికిగల గౌరవాన్ని చాటుతున్నది. అలాంటి దేశానికి చెందిన శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను సమితి సభ్యులు అష్టమసమావేశ అధ్యక్షస్థానానికి ఎన్నుకొని సమితినిగౌరవించారు. సమితికృషి సఫలతకు భారతదేశం ఈ ఏడెనిమిది సంవత్సరాలుగా చేస్తున్న కృషిని సమితిసభ్యులు ఇప్పటికి గుర్తించారు.

ఐక్యరాజ్యసమితి ఆవిర్భావమునుంచి ఆ సంస్థకార్యకలాపములలో ప్రముఖ పాత్రను వహించింది శ్రీమతి విజయలక్ష్మీ పండిట్. సమితిచర్చలతో, నిర్ణయాలతో అతిసన్నిహిత సంబంధంవున్నది వారికి. సమితి వ్యవహారాలలో విశేషానుభవాన్ని సంపాదించిన శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఈ కార్యభారాన్ని, ఈ గురుతరబాధ్యతను అందరి గౌరవాభిమానాలకు పాత్రమయ్యే విధంగా నిర్వహింపగలదు. వారిలభ్యర్థిత్వానికి ప్రతికూలంగావున్న రాజ్యాలు కూడా వారితో సహకరించి, సమితి పరిష్కరింపవలసియున్న క్లిష్ట సమస్యల సత్వరపరిష్కారానికి సహాయపడగలరని విశ్వసిస్తున్నాము.

ఎజెండాలో దక్షిణ ఆఫ్రికా భారతీయ సమస్య

పారధ్యసంఘంలో జూష్టే అధిక్షేపణ

న్యూయార్క్, సెప్టెంబరు 16 సమితి ఎజెండాలో దక్షిణాఫ్రికా భారతీయసమస్యను చేయస్తున్నందుకు ఆ దేశం ప్రభుత్వం ప్రతినిధి జూష్టే సమితి పారధ్యసంఘంలో అధిక్షేపణను తెల్పారు.

పారధ్యసంఘంలో ఈ విషయాన్ని గూర్చి జరిగిన చర్చలో అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జి మాటాడుతూ, తమంతాన్ని ఎజెండాలో చేర్చడం తమకు సమ్మతే మేనంటూ, ధర్మప్రణాళికలోని 2 అంశాన్ని గురించి కొంతి వ్యాఖ్యానం చేశారు.

దక్షిణ ప్రతినిధి జూష్టే అదే అంశాన్ని చూపి, తమ అధిక్షేపణను ప్రకటించారు. ఈ అంశం ఒక దేశం యొక్క అంతరంగిక విషయాలలో సమితి జోక్యం కల్పించుకోరాదంటుంది.

సమితి ఎజెండాలో మొత్తం 72 అంశాలు

న్యూయార్క్, సెప్టెంబరు 16 ఈవారి సమితిపర్యవేక్షణ సమావేశంలో తర్వ నీయాంశాలుగా 72 అంశాలను సమితి ఆమోదించాలని సమితి పారధ్య సంఘం సిఫార్సుచేసింది. ఇందులో సమితి ధర్మప్రణాళికను సంస్కరించడానికి గాను సెక్రటరీ జనరల్, తాజాపు, ఆర్జెంటీనాలు కలిసి ప్రతిపాదించిన ప్రతిపాదనలు ముఖ్యమైనవి. ఈ ప్రతిపాదనలను ఈ సంఘం ఆమోదించింది.

1955 లో సమితి ధర్మప్రణాళికను సంస్కరించడాన్ని గూర్చి ఆలోచనలు జరగాలని ఈ ప్రతిపాదనలు కోరుతున్నాయి. ఈ అంశాన్ని రష్యా ప్రతినిధి జాకోబ్ మాలిక్ ప్రతిఘటించి, దీన్ని ఎజెండాలో చేర్చరాదని డానికి ఎన్నో అభ్యంతరాలు చూపించారు. అయినా ఈ సంఘం ఆ అభ్యంతరాలను త్రోసివేసి, ఈ ప్రతిపాదనలను గూర్చిన అంశాన్ని ఎజెండాలో చేర్చాలని సమితికి సిఫార్సు చేసింది.

అట్లాగే ఇటాలియన్, జర్మన్, జపానీయ యుద్ధఖైదీలను గూర్చిన మరో అంశాన్నిగూడా ప్రతిఘటించారు వీరంతా రెండో ప్రపంచ యుద్ధంలో రష్యాకు లొంగిన ఖైదీల విధి ధనిష్యత్తునుగూర్చి అంతా తర్జనభర్జనలలో వుంది. ఈ సంఘం దేశం ఈ అంశాన్ని గూడా ఎజెండాలో చేర్చాలని సిఫార్సు చేసింది.

పారధ్యసంఘంలో ఈ విషయాన్ని గూర్చి జరిగిన చర్చలో అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జి మాటాడుతూ, తమంతాన్ని ఎజెండాలో చేర్చడం తమకు సమ్మతే మేనంటూ, ధర్మప్రణాళికలోని 2 అంశాన్ని గురించి కొంతి వ్యాఖ్యానం చేశారు.

దక్షిణ ప్రతినిధి జూష్టే అదే అంశాన్ని చూపి, తమ అధిక్షేపణను ప్రకటించారు. ఈ అంశం ఒక దేశం యొక్క అంతరంగిక విషయాలలో సమితి జోక్యం కల్పించుకోరాదంటుంది.

సెప్టెంబరు 28 వరకు కౌన్సిల్ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 16 కౌన్సిల్ అఫ్ స్టేట్సు సమావేశం ఈ 28 వరకు జరుగుతుందని డిప్యూటీ చైయర్మన్ శ్రీ ఎస్ వి కృష్ణమూర్తిరావుగారు ఈ వేళ సభలో ప్రకటించారు.

"కృష్ణా, గోదావరి అఖండ ప్రవాహాలు, కష్టించి పనిచేసే కర్షకప్రజ ఇవే ఆంధ్రకు పెద్దఅండ"

రాష్ట్రవిభజన సందర్భంలో అధికారులకు, ప్రముఖులకు జరిగిన విందులో రాజాజీ అభిభాషణ

ఆంధ్రప్రభుత్వంలో పనిచేయడానికి వచ్చే ఆంధ్రేతర ఉద్యోగులకు సంజీవరెడ్డిగారి సూచన

మద్రాసు, సెప్టెంబరు 19 "సజీవము, సార్థకము, సంవత్సరము అయిన కృష్ణా గోదావరులు మీ సొమ్ము బలశాలురు, మంచి ఉత్సాహవంతులు, కష్టించి చెమటోడ్చి పనిచేసేటటువంటి రెండు కోట్ల కర్షకజనం మీ అండనున్నది. భక్తిభావం మీ మట్టిలోనే ఉన్నది. వీటన్నిటికి తోడు మీ అదృష్టవశాత్తు 'త్రివేదీ' అనే రత్నం రాజ్యపాలకుడుగా మీకు లభించడం మీ మహదాదృష్టమనాలి. నూత్న రాష్ట్రం లభించినదనే నవచైతన్యం, నవోత్సాహం గల ప్రజానీకంతో, రక్తంలోనే భక్తిభావం నరనరానికి జీర్ణించిన, దీక్షాపరులతో, ప్రకృతిమ తల్లి కరుణించిన అఖండనదీ ప్రవాహాలతో కష్టించి పనిచేసే కర్షకకోటితో, ఆంధ్ర రాష్ట్ర సర్వతోముఖాభ్యుదయానికి మీరు కృషిచేసి మాకు ఆదర్శపురుషులు గాగలరనీ, దైవం మీకు సర్వాత్మనా తోడ్పడగలడనీ ఆశిస్తున్నాను" అని మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం రాజాజీ హాలులో, కామా, ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర విభజన సందర్భంలో అధికారులకు, పురప్రముఖులకు, రాజకీయవేత్తలకు ఇచ్చిన అల్పాహారవిందు సందర్భాన మాట్లాడుతూ చెప్పారు.

విందులో రాజాజీ కేరళ గవర్నరు శ్రీ ప్రకాశ్, ఆంధ్ర గవర్నరు కొనున్న త్రివేదీగారలు ఆశీనులయ్యారు. ఈ వారిప్రక్కన మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాతాళ వెంకట రాజమున్నారు, నీలం సంజీవరెడ్డిగారలు కూర్చున్నారు. మంత్రులు న్యాయమూర్తులు, పుర ప్రముఖులు పలువురు విందుపవచ్చారు.

నీలం సంజీవరెడ్డిగారు అతిథి బృందానికి స్వాగతమిస్తూ ఇల్లా చెప్పారు: "మద్రాసురాష్ట్రం విడిపోతున్న ఈ శుభసమయంలో నీబృందికి, రాజకీయ వేత్తలకు రాజాజీ అమూల్యమైన సలహా ఎంతైనా అవసరం. గతశాసనములో వారిలో మేము ఏకీభవించని శోధనలు ఉండిఉండవచ్చు. గాని 100 కి 99 పాళ్లు అనుభవసిద్ధము, అద్వితీయమూ అయిన వారి సలహాను శిరసా వహించామనే ఉంటాము. వారి సుహృద్భావాన్ని అమూల్యమైన సలహాను కొంతీస్తున్నాము. పరిశిష్ట మద్రాసురాష్ట్రమున వారి కొంత పాత్రకూడ ఉన్నదో, మాకుఅంతే పాత్రకూడ ఉన్నది. మీరు ఢిల్లీలోఉన్నా, ఇక్కడఉన్నా మరి ఎక్కడఉన్నా అవసరమైన మా పనిని పత్యాన్ని, పారధ్యాన్ని బంధుభావాన్ని మేము సర్వదా అభిలషిస్తూ ఉంటాము.

"ఆంధ్రులు, తమిళులు అన్నదమ్ములవంటి వారు ఒకరికొకరు తోడ్పడే వ్యవహారాన్నే నేనుగాని ఉద్ధియులూ పన్నపోగలరు ఆంధ్ర రాష్ట్రానికి పట్టే నిబ్బందికి ఎటి భయసందేహాలు అవసరం లేదనీ, వారిని ఆత్యంతాదరంతో చూడగలమనీ, కనీసం ఆంధ్రులతో ఏమాత్రం గౌరవాన్నా చూడగలమనీ అభయ మిస్తున్నాను. గవర్నరు కాబోయే త్రివేదీగారి పక్షాన, సలహా సంఘ సభ్యులైన శ్రేష్ఠులే విశ్వాసాధారం గౌరవ మర్యాదలు గారల పక్షాన నేనీ హామీని ఇస్తున్నాను. రాజాజీ సలహాను మేము సదా అర్థిస్తూ ఉంటాము వారికి ఈ సందర్భంలో విశ్రాంతి నివ్వము."

శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు: "ఇంకా రాష్ట్ర విభజన జరగలేదు కర్నూలులో రాష్ట్ర అవతరణ మహోత్సవము ఒక చారిత్రక ఘట్టముగా గలదు. ఇతర సందర్భాలు గూడా ఉండగలవు. అందువల్ల ఇప్పటినుంచే మనం పిడ్కోలు భావంలో పడిపోవనవసరం లేదు. ఇంకా కొంతికాలం కలసి మనం సంతోషంగా కాలం గడపవలసి ఉంది. తర్వాత విభజన అనే మిథ్యాభావం ప్రవేశిస్తుంది. బలమైన కేంద్రప్రభుత్వం ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ విభజన అనేది నూటికి నూరు పాళ్ళు మిథ్య అనే చెబుతున్నాను. సంజీవ రెడ్డిగారుగాని, త్రివేది గారుగాని ఈ రెండు స్వతంత్ర రాష్ట్రములుగా ఉండగలవని అశిస్తే, అది శంకరులు అభిలర్షించి జటులు అది పరిపూర్ణమైన మిథ్యా భావమే అవుతుంది. ఉభయులకూ స్వాతంత్ర్యమే లేదు. ఉభయులకూ స్వాతంత్ర్యమే లేదు. ఢిల్లీ లేకుండా ఒక్క గడియ ఎవ్వరమూ గాని గడపలేము."

శ్రీ కేంద్ర హోం శాఖ మంత్రి అందరిమీ స్వయం పోషకం గావాలని అన్నారు. నిజంగా మనమంతా ఎవరికి వారే స్వయం పోషకం గావాలని యత్నించాలని వారు స్ఫురణకు తెచ్చారు. సర్వాధి కారాలను కేంద్రం పుచ్చుకున్నప్పుడు మనం కేంద్రపై ఆధార పడక ఎల్లాగో అది మంచిదే.

"అయితే ఈ విభజనను గూర్చి అదే పనిగా అతిశయోక్తిగా చెప్పరాగు ఆహార పదార్థాలను ఇచ్చి పుచ్చుకోవాలి జలాలను మార్చుకోవాలి మే ధాన్యం పదను పరస్పరము వినియోగించుకోవాలి పరస్పరము ఒక ప్రాంతాని కొక ప్రాంతము అండదండగా ఉండాలి."

"అయితే తమ్ముడికొడుకు విడ్డ నిచ్చి పెళి చేసినా, అత్తింటికి పంపించేటప్పుడు తల్లి తనవిడ్డను ఎక్కడికో పంపిస్తున్నట్లు కన్నీరు మున్నీరుగా విడుస్తుంది అదోక కలయిక గాను తమ్ముడింటికి పంపడం ఒక వియోగంగాను భావిస్తుంది. నందీపరెడ్డిగారు ఏకో చిన్న చిన్న కలతలను గూర్చి ప్రస్తావించారు. నాగవల్లి విస్తారం లేదనే పెళ్ళికి శోభలేదు. భిన్నాభిప్రాయాలు, తగూడు ప్రస్తావన చేయకపోతే విజయభావనం కలగదు. ఏకో జయించారు సమధ్యాభావం ఉండాలి ఇవాళ నేనుచెప్పేది రెండేళ్ల తర్వాత తాను చెప్పవచ్చు. వారి అభిప్రాయాన్ని నేను సెరిగిఉండవచ్చు. ఆ విధంగా తగూడు పాడుతూ ఉంటాయి అయితే ఇదంతా ముఖ్యమనీ, చిత్తశుద్ధితో జరిపేదనీ సమ్మతిపొందుతూ ఉంటారు.

"నందీపరెడ్డిగారు నన్ను సలహా ఇమ్మన్నారు అంటే వారి వ్యవహారాల్లో నా పేరు పెట్టమన్నారన్న మాట. వారికి లాభించినప్పుడు మాత్రమే మరి వారికి కావాలి తెలపవుడు అవసరంలేదు. నిజంగా వారు నాకో సలహా ఇస్తున్నప్పుడు తెలివిగా నే ఆడుతున్నారా అనేది నేను చెప్పలేదు. అయితే అడిగినప్పుడే మేము సలహాఇస్తాము. వారు ఇప్పటికివచ్చిన అనుభవంతో ఆడిగినప్పుడే నేను గాని, శ్రీ ప్రకాశ్ గారుగాని, వారసహచరులు గాని, తోడ్పడతామని చెబుతున్నాను అది చెప్పకుము. అది నా హెచ్చరిక.

సుహృద్భావాన్ని గూర్చి అంతగా ఎలాచెప్పవలసివచ్చేను సంజీవరెడ్డిగారు ఉద్యోగుల కంటే అధికుల మేల ఇవ్వవలసివచ్చె! అసలు సంజీవా మొందుకో ఫలానవారికే ఉద్యోగంలోకి తీసుకోవాలనడం రాజకీయ చతురంగంలో ఒక ఆట ప్రజలు తప్పనిగా వర్తించరు ఆంధ్రరాష్ట్రాని కెవ్వరైనా పోవాలంటే అది జాప్యానికి, మాంద్యానికి చిహ్నమని నేను చెప్పేవాడిని అక్కడ కూడా చెబుతున్నాను భయాని కెట్టితావు లేదు ఉండ వలసిందేనని."

"ఒకచోటనుంచి మరొక చోటకు కదలడానికి సుఖంగావున్న ప్రాణాన్ని కష్టపెటుకోవడం ఎందుకు అనిపిస్తుంది నత్తి మాదకు వస్తేతప్ప కదలకపోవడం అనేలు మనుజ లక్షణం. రెడ్డిగారి ప్రకటన మాటికి నూరుపాళ్లు నిజమనుకుందాము ఉభయగవర్నర్లు ఉద్యోగులకు రక్షకులు. సంజీవరెడ్డిగారు చెప్పినది అమలుపరచేట్లు వారు చూడగలరు అది భగ్నమైతే పెద్దమనిషిమాట పోయి పోయినట్టే.

ఆంధ్రరాష్ట్రానికి వెళ్లేవారు ప్రతివారు పూర్ణ విశ్వాసంతో వెళ్ళాలి అయితే సామాన్యంగా నిబ్బందికి రక్షణ ఉండాలి అంటే రాజకీయ పక్షిడి, ప్రేరణలాగూడదు అది పక్షపాతి అధికారయంత్రం దెబ్బతింటుంది ప్రభుత్వ నిబ్బంది స్వాతంత్ర్యమయినది భిద్రంగా, రాజకీయపు టోకుడుదుకులకు అతీతంగా ఉండకపోతే పరిపాలన పాడైపోతుంది. లేకపోతే ఎవరు అధికారంలోకి వచ్చినప్పుడు వారి నిబ్బంది తెచ్చుకొని వారుపోయేప్పుడు వాళ్లను తరలించుకు పోవచ్చు నవచ్చు."

"బ్రిటిషు ప్రజాస్వామ్యము అంతా దక్కగా, ఉత్తి మోత్తముగా పనిచేయడానికి అక్కడ నిబ్బందికి ఉన్న రిక్షాకారణం కాపనవధిలోని వారు, బయటివారు ఉద్యోగులపై పడిడి లేరాదు. ప్రభుత్వయంత్రాంగం పవిత్రమైనది. ఒకశాఖతో మరొక శాఖగాని, న్యాయం, కార్య, శాఖలుగాని, ఇతరమైన జోక్యముగాని గూడదు ఒకరినొకరు గౌరవించుకోవాలి."

"పంజీవరెడ్డిగారు పలహా కోరినందుకు వారు తీర్థం చేసుకోవంత పలహా ఇచ్చాను (నవ్వు) ఆంధ్రులు కలతి చెంద వలసినంలేదు ఆంధ్రరాష్ట్రము నీ చిన్నబిడ్డ పుటేంది. చిన్నబిడ్డను ఎంతో ప్రేమతో పాలు పెంచుతాము ప్రతిఎలిమెంటరీ స్కూలు మేడపు దగ్గిరనుంచీ "మనదేశం, మన దేశాన్ని బాగుచేసుకోవాలి, మంచి బుద్ధులు అలవరచుకోవాలి, కష్టపడి పనిచేయ్యాలి" అని చెపుతాడు ఈ గీతిదనం పాలే పరిశిష్టరాష్ట్రం నలకి ఆంధ్రకు బాధ్యము, విస్తరిస్తుంది. నూత్నంగా ఏర్పడే రాష్ట్రం చైతన్యవంతమై, నవోత్సవమై, దినదిన ప్రవర్తమానం అవుతుంది. నూత్నరాష్ట్రాన్ని పంపత్సౌభాగ్య విలసితం చేసుటానికి ప్రతి ఆంధ్రుడూ కంకణం కట్టుకు పని చేస్తాడు."

"మాడండి ఉదాహరణకు కర్నూలు ఎవరైనా అ పూరు పేరు విన్నవాళ్లకు బొయారాళ్ళ పట్టి పనికి రాని పల్లెగ్రామం. కేంద్రరెడ్డిగారు ఇక్కడలేరు గనుక జాకు భయంలేదు (నవ్వు). అయిన ఒప్పుకోరు. ఈ జాడు రాష్ట్ర) అవతరణకు అది రాజధానియై, రాత్రిం బవళ్లు అక్కడ పనాహాలు జరుగుతున్నవి."

"సజీవము, సార్థకము అయిన కృష్ణా గోదావరులు మీ సొమ్ము అంతకన్న మహాదాగ్యమేమి కావాలి అంతకన్న ఆస్తి అప్పుల ప్రస్తావన లేలే జాకి రెండు ఇదులు ఇస్తే మిగతాది ఏమి ఇవ్వక పోయినా ఫర్వాలేదు" అని మీ భాగ్య కారకాలు 50, 60 ఏండ్లకు వాటి నిజ స్వరూపాన్ని ప్రదర్శించినా, వాటిని మీరు పరిగ్గా వినియోగించు కోవాలని మొన్న గోదావరి వరదలు పాఠం చెప్పింది. ఒక్క ఉత్తర ప్రదేశిలో గంగ, బెంగాల్‌లో కొంత తిప్ప ఇలువంటివేవీ సంపద భారతావనిలో ఎక్కడా లేదు నీరు ఎక్కించడానికి తింటాలు పడనవసరం లేకుండా ఆ కదులు నీరులు పొలాల్లోకి వచ్చి కూర్చుంటుంది ఆ ప్రాంతాలు ధాన్యాగారాలు వరదరాకుండా రక్షించుకొని అని మన యిజమానులని మనం వాటి యజమానులనుగా మనిభావించి, వాటిని గౌరవించి, ఆదరించి, పద్వి నియోగం చేసుకుంటే అంతకన్న కావలసిన దేమి?

"అంతేగాదు జనాభా సంగతి చూడండి. రెండుకోట్ల బలశాలురైన ఉత్సాహవంతులు కర్షక జనం ఉంది కష్టించి చెమటోడ్చి పని చేసేవారు ఇల్లాంటి అంగబలం, అర్థబలం ఉంది ఇక దక్షిణదేశం శంకరాచార్యులు జాది ఆచార్య పుంగవులకు ఆలయాలు పుట్టినిలయిజా, భక్తకోటికి ఆంధ్రదేశం ఆలవాలము. రామానుజులకు తమిళ దేశమువకన్న ఆంధ్రదేశంలో శిష్యపరంపర అధికంగా ఉంది. తమిళ దేవాలయాలకు వచ్చేది ఆంధ్రయాత్రికులే ఆంధ్రులకభక్తిభావం హెచ్చు."

"తెలుగువారికి మంచి కవిత్వము, చక్కని పాటలు, సంగీతము ఉన్నది ఏడుపు పాటలుగాదు. పుష్కలమైన పదులు, అమేయమైన అంగబలం, చక్కని పద్యాలు, పాటలు, సంస్కృతి, మీ సొత్తు పరిశిష్టరాష్ట్రంలో తనితి ముందే లోతిపుట్టి పాతపురాణం గా ఉంటుంది. ఎక్కడ చూచినా స్తబ్ధత, పవచైతన్యంలో తొణికిసలాడే ఆంధ్రులనుచూచి, మనం అల్లా వర్తించాలని నేను చెప్పేటు మీరు మెలగాలి."

"దానికితోడు రాజ్యపాలకుడుగా త్రివేది మీకు లభ్యమైనారు అంతకన్న ఉత్తమము మీకు లభించి ఉండదు ఆయనగారే మరొకరువచ్చి వుంటే జా పక్షపాతం అంతంతగానే ఉండేదేమో చిత్తశుద్ధి, చాకచక్యం, పాండిత్యం సద్గుణతేజోపుంజమాయన రత్నం లాంటివారు అల్లా అంటున్నానని శ్రీ ప్రకాశ్ మీరు పుచ్చుకొని త్రివేదీని మాకిమ్మంటున్నానని అనుకోకండి. అక్టోబరు 1 వ తేదీ ఆంధ్రరాష్ట్ర అవతరణతప్ప అయినకు కలలోగూడా వేరే స్మరణలేదు ఆంధ్రరాష్ట్రం పైకి రావాలని కోరుతున్నాను."

మద్రాసు, సెప్టెంబరు 16 పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ వారు రంగారెడ్డిగారి సుమార్తె పద్మావతి ఇవ్వాళ ఇక్కడ పనిచేయబోయింది అమె అయిదవ ఫారము చదువుతూ వుంది.

పంతులుగారికి మూడు మార్గాలు

(1 వ పేజీ తరువాయి)

ఆధారంగా కాంగ్రెసులో కొయలిషన్‌లో చేరవచ్చు (3) అంగీకృత కార్యక్రమం ఆధారంగా కొయలిషన్ ఏర్పాటు చేయకుండా కొన్ని పరతులపై కాంగ్రెసును బలపరచడానికి అంగీకరించవచ్చు. పార్టీసభ్యుడుగా మాత్రమే ఆయనకు ఈ విషయాధికారం ఇవ్వడమైంది మా పార్టీకి ముఖ్యమంత్రిత్వం కావాలని కూడా లేదు. కాని కొయలిషన్ పార్టీతను కాయకు ఎన్ను కోవాలి కొయలిషన్ పార్టీకి ప్రకాశం పంతులుగారు కాకుండగా ఎన్నుకోబడకపోతే మా పార్టీ కొయలిషన్‌లో నుంచి తప్పుకోదు.

'యేమి జరుగుతుందో చూదాం'

సమావేశానంతరం ప్రకాశం పంతులుగారిని కలుసుకొని తీర్మానం గురించి ఏమి చెబుతారని అడగగా ఏమీ చెప్పనుంటూ, 'ఏమి జరుగుతుందో చూదాం' అని మాత్రం అన్నారు. శుక్రవారం కాదు ఇక్కడినుంచి బయలుదేరి కొత్తేలోగా కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూగారు, మరికొందరు నాయకులనూ కలుసుకొంటామన్నారు.

ప్రజా హా. కార్యవర్గ సమావేశం రేపుకూడా జరుగుతుంది ఇవ్వాళటి సమావేశంలో జైప్రకాశ్ నారాయణ్, సుచేతా కృపలానీ, ఎన్ జి గోరే, శేలప్పన్, పాటిల్, ఎస్ ఎస్ ద్వివేదీ పాల్గొన్నారు.

"ఆంధ్రప్రజల్లో విశేషమైన ఇల్లా ప్రస్తున్నారు: పార్టీ పాధ్యతలమంచి విడుదల పొందాలన్న ప్రకాశంగారి ప్రయత్నాన్ని పార్టీ కార్యవర్గం అంతా కూడా ప్రతికూలించినట్లు తెలిసింది ఒక వ్యక్తియొక్క ఆకాంక్ష దేశీయ కార్యవర్గ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కావడం కొంతమంది సభ్యులకు బాధ కలిగించింది

ఆంధ్ర ప్రజాపోషకపక్షపార్టీ కార్యదర్శి పి వి జి రాజాగారు ముందుకు వారి ఏర్పరచినటయే ఇటువంటి విడుదలకు కార్యవర్గం ఆమోదిస్తే పార్టీకి రాజీనామా ఇస్తామన్నారట.

కార్యవర్గంలో బహు సంఖ్యాకులు కొయలిషన్‌కు కూడా విముఖులుగా వున్నట్లు తెలిసింది కృపలానీగారి వంటి నాయకుడు అభిప్రాయం ప్రకటించడంతో ఒకరోజు ఆగవలసిందని విజ్ఞప్తి చేశారట. కాని కార్యవర్గం తీర్మానాన్ని వెంటనే విడుదల చేయవలసిందే నిశ్చయించి, ఆ ప్రకారం చెసింది

సమావేశానంతరం ప్రకాశం పంతులుగారు గిరిగారినీ, కిద్వాయిని కలుసుకొన్నారని తెలిసింది నెహ్రూగారు కూడా కలుసుకోవాలనుకొంటున్నారట.

కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గం

ఆంధ్ర కమ్యూనిస్టుల తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 16 : ఆంధ్రరాష్ట్రానికి కనీస కార్యక్రమం ప్రాతిపదికగా కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పరచడం తమ కాధ్యేయంగా ప్రజాస్వామిక పార్టులేవ ఆంధ్రాంధ్ర పక్షాలందు భావించి అభిలాషిస్తిక కృషి చెయ్యమని వారందరిని కోరుతూ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నేడు తీర్మానించింది

ప్రజాస్వామికేతర ప్రభుత్వ ఏర్పరచడానికి కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, కృషికార్ పార్టీలు చేస్తున్న ప్రయత్నాలను భగ్నంచెయ్యాలని కూడా యీ తీర్మానం ప్రజలను హెచ్చరించుతున్నది ఆతీర్మానంలో ఇంకా యిలా వున్నది

ఎన్నికలలో వోడిపోయిన కాంగ్రెసు పార్టీ, ఈజాడు సుస్థిరమంత్రివర్గమేర్పరచడానికి తాను చేసే ప్రయత్నాలు విఫలమైతే రాజయ్యేదికి ప్రెసిడెంట్ పరిపాలన అని ప్రజలలో ప్రచారంచేసి ప్రజలకు తిప్పడాలు అభిప్రాయాలు కలిగించడానికి యత్నిస్తున్నది

అటుకాంగ్రెసు ప్రభుత్వాన్ని గానీ లేదా యిటు ప్రెసిడెంటు పరిపాలనను గాని సహించనిద్దని ఈతీర్మానం ప్రజలను కోరుతున్నది ఆంధ్రరాష్ట్రాన్ను, ఆంధ్రప్రజలు సర్వతోముఖంగా అభివృద్ధిచెందడానికి వీలుగా ఒక కనీస కార్యక్రమం ప్రాతిపదికగా మిశ్రమ మంత్రివర్గ మేర్పరచే విషయంలో కమ్యూనిస్టు పార్టీతో సహకరించనుని ఆంధ్రశాసనసభ్యులలో వివిధ రాజకీయపక్షాలను ఈతీర్మానం అహ్వానిస్తున్నది

ఈతీర్మానం పత్రికలకు విడుదల చేస్తూ పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీనాయకుడు శ్రీ. సుందరయ్యగారు ఒక కనీసకార్యక్రమం ప్రాతిపదికగా ప్రజాస్వామిక పక్షాలన్నీ సమైక్యమై కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గ మేర్పరచవచ్చనీ ప్రజాభ్యుదయం దృష్ట్యా అటువంటి మంత్రివర్గంగా ఏర్పడడం చాలా అవసరమని అన్నారు. అటు వంటి మిశ్రమమంత్రివర్గం మేర్పరచే విషయంలో ఆంధ్ర శాసనసభలోని కాంగ్రెసేతర పక్షాలన్నింటితో సహకరించడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగావున్నదన్నారు

కాంగ్రెసేతర మంత్రివర్గ మేర్పరచే విషయంలోను, అక్టోబరు ఒకటవ తేదికి పూర్వమే ఆంధ్రశాసనసభ్యులు సమావేశ మేర్పాటుచేసి ఆంధ్రరాజధాని సమస్యను పునఃపరిశీలించి శాశ్వతంగా పరిష్కరించే విషయంలోను కమ్యూనిస్టుపార్టీ వీలైనంతి ఎక్కువ మంది ఆంధ్రశాసనసభ్యుల సహకారం రాబట్టు కొనడానికి కృషి చేస్తున్నదని కూడా సుందరయ్యగారన్నారు

ఈసమావేశానికి ఆంధ్రశాసనసభి కమ్యూనిస్టు పార్టీవాయకులు శ్రీ టి వాగిరెడ్డి స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎమ్ పనపున్నయ్యగారలుకూడావచ్చారు

ఆంధ్రరాష్ట్ర మేర్పడుతున్నందుకు ఈతీర్మానం ఆంధ్రులను అభినందించుకున్నది. ఆంధ్రుల జీవితంలో ఒక కొత్తదనానికి ఇది ప్రారంభమని కూడా ఆ తీర్మానంలో వున్నది ఆంధ్రరాష్ట్రోద్యమంలో అసువులుబాసిన మృతివీరులకు ఆతీర్మానంలో జోహారులర్పించారు విశాలాంధ్ర యేర్పడి, ఆంధ్రలోని ఖనిజవస్తు సంపదంతా సక్రమంగా వినియోగంలోకి వచ్చినప్పుడు ఆంధ్రుల అభిమతం పూర్తిగా కెరవేరినట్లనికూడా ఆతీర్మానం సూచిస్తున్నది. (పి టి ఐ)

అబ్దుల్లా విడుదల ఇప్పట్లో జరగదు

(1 వ పేజీ తరువాయి)

ఆయన రాజకీయకార్యక్రమం దేశానికి ముప్పుతెచ్చేదిగా వున్నందున, దేశక్షేమంవిమిత్తం మేము విడుదలచ్చింది అనికూడా బక్షీ అన్నారు.

జమ్మకాశ్మీర్ జిందాబాద్ అనే నినాదాలతో వాల్లూరోజులుగా జరుగుతున్న ఈ సమావేశం ఇవ్వాళ ముగిసింది. (నిన్నరాత్రే ముగిసిందనే వార్తాసంస్థల పొరపాటు) సమావేశాన్ని సమాప్తిచేస్తూ బక్షీ ప్రతినిధులు మ

ప్రకటన

5 వ నెంబరు ఫారము

మద్రాసు టౌనుప్లానింగు రూల్సు 34 (a) రూలు ప్రకారము ఒకటవ ప్రకటన నోటీసు

8-9-1953వ తేది మున్సిపల్ ఆఫీసు నోటీసు బోర్డుమీద తా క్రింది ప్రకటన ప్రచురింపబడినది

(1 నెంబరు పూర్తిపాఠం ఈ క్రింది పొందుపరచబడింది)

4 వ నెంబరు ఫారము

(మద్రాసు టౌను ప్లానింగు రూల్సు 88 (a) రూలు ప్రకారము) 10 వ సెక్షనుక్రింద ఒకటవ నెంబరు ప్రకటన

20-8-1953 వ తేది సమా వేశములో 9 వ సెక్షను ఒకటవ పబ్లిక్ క్రింద మునిసిపల్ కౌన్సిలు ఈ క్రింది తీర్మానమును ఆమోదించిన దని మద్రాసు టౌను ప్లానింగు అక్టు 1920 (మద్రాసు అక్టు VII 1920) 10 వ సెక్షను క్రింద ఇందు మూలముగ ప్రకటింపబడినది.

"మద్రాసు టౌను ప్లానింగు అక్టు 1920 సెక్షను 9 (1) క్రింద (మదరాసు అక్టు VII 1920) ఈ క్రింది వివరించిన ప్రదేశములకు టౌను ప్లానింగుప్రణాళిక తయారు చేయుటకు నిశ్చయించినది."

వెంకటేశ్వరపేట ఏరియా

టౌను ప్లానింగు ప్రణాళిక

తూర్పు-గాంధీ రోడ్డు

దక్షిణము: పాడుపడిన కోటేటి కాలువ పడమర,-కాపేశ్వరం గ్రామం కాలువ

సర్వే నెంబరు 388, 400, 401, 406A, 407, 386, 372 బోల్లవరం గ్రామం, సర్వే నెంబరు 614

ఉత్తరము -మదూరు కాలువ

పరిమితి:- సుమారు 130 ఎకరములు

2 ప్రణాళికలో చేర్చబడిన ప్రదేశముయొక్క స్థలము (1 వ నెంబరు పటము) ముద్రిత్ర ఆఫీసులో, ఆఫీసు పని చేయు వేళల్లో తనిఖీ చేయవచ్చును

(సం) జి శ్రీ హరిరావుదొరై,
మునిసిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారి
మునిసిపల్ ఆఫీసు, పొద్దుటూరు,
8-9 1953.

3 ప్రధాన అధికారులవల్ల గాని మునిసిపల్ కౌన్సిలయొక్క గాని అనుమతి లేని 1920 సంవత్సరం మద్రాసు టౌను పొదింపు అక్టు 17 వ సెక్షనుక్రింద కట్టడ నిర్మాణము గాని, కట్టడ నిర్మాణమునకు పని ప్రారంభిము గాని, ప్రణాళికలో చేర్చబడిన ప్రదేశములో కంట్రాక్టు పనులు అమలు జరుగుటగాని జరుగకూడదు

4. 1920 వ సంవత్సరం మద్రాసు టౌను ప్లానింగు అక్టు 28 వ సెక్షనుక్రింద ప్రణాళిక తయారు చేయునప్పుడు ఏ ఆస్తి విలువ హెచ్చి అస్తివిలువ హెచ్చే అవకాశి మున్నను (14 వ సెక్షనుక్రింద ప్రభుత్వ ఆమోదము పొందిన ప్రణాళిక ప్రకటించిన తరువాత) ఆయా సంవత్సరములకు ఆస్తి కూర్చుదారుని దగ్గర నుంచి ప్రతి సంవత్సరము ప్రణాళికలో విధించిన రేటుప్రకారము అభివృద్ధి విరాళము వసూలు చేయుటకు (Betterment Contribution) అధికారము కలదు ఏ ఆస్తిమీద ఆ అభివృద్ధి విరాళము బాకీపడుతో 25 వ సెక్షను (1) వ పబ్లిక్ సెక్షను ప్రకారము ఆ ఆస్తినుంచి ప్రభుత్వములో వసూలు చేయు హక్కుగలదు కాని ప్రభుత్వమునకు బాకీపడిన రిసిన్యూ ముందు చెలించి, తరువాత అర్థ సంవత్సరాయిదాల పైన ఆ సంవత్సరమునకు ఇవ్వవలసిన అభివృద్ధి విరాళములో సగము మొత్తము చెల్లించవలెను.

5. మద్రాసు టౌను ప్లానింగు రూల్సు 66 వ రూలు ప్రకారము

(1) 10 వ లేక 12 వ సెక్షను ప్రకారము ప్రకటన ప్రచురించిన తరువాత ఎవరైనను తమ ప్రదేశము (Premises) ఎవరి పేరు పైనను మార్చి యుండిన, అట్టి మార్పు, ఎవరి పేర్లు గుర్తుకు ఆ విధంగానగాని, లేదా కలిపినట్లయిన, ఆ రిజిస్టరు దస్తావేజుగాని, మార్పు జరిగిన మూడు నెలల లోపల మున్సిపల్ ఎగ్జిక్యూటివు అధికారులకు పంపింపవలెను లేదా అట్టి నిరూపణ ఏమియు లేకో అధికారికి నోటీసు ఇవ్వవలెను

(2) 10 లేక 12 వ సెక్షను క్రింద ఏ ప్రదేశము యజమాని వ పోయినను, ఆ యజమాని వారసులకుగాని, ఇతరులెవరికిగాని సంక్రమించి చనిపోయిన సంవత్సరములోగా మున్సిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారులకు తెలియపరుచవలెను

(3) ఈ నిబంధన ప్రకారము ఇచ్చే నోటీసు మున్సిపలిటి ఎగ్జిక్యూటివు అధికారి నిర్ణయము (ప్రకారము డాండి వలెను ఎవరికేమలో అయితే మార్చబడునో వారు, ఆ మార్చబడిన నిరూపణ హక్కును పిట్టవలసి యుండును

(4) మునిసిపల్ అధికారులకు తెలియ జేయక గాని అట్టిమార్పు జరిగినయెడల, తాను ఏ విధమైన నష్టమును పొందినను, ఇట్టి నిర్లక్ష్యమువల్ల కలుగు నష్టమేగాక, ఆ మార్పుదలచేసిన ప్రదేశముపై అభివృద్ధి విరాళము (Betterment Contribution) తాను అట్టిమార్పు నోటీసు ఇచ్చి మునిసిపల్ రిజిస్టరులలో నమోదుఅయ్యేవరకు చెల్లించవలసియుండును

ఈ నిబంధన క్రింది పరతులకు తిప్పక పరిచేయును (a) పై విరాళము చెలించుటకు ఎవరి పేర మార్చబడునో వారి మీద బాధ్యత తిప్పదు

(b) 25 వ సెక్షను (1) వ పబ్లిక్ సెక్షను ప్రకారము కౌన్సిలు ముందుగా వసూలు చేయు హక్కు గలదు

(సం) జి శ్రీ హరిరావుదొరై,
మునిసిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారి,
మునిసిపల్ ఆఫీసు, పొద్దుటూరు,
7-9-1953.

చెరుకుపంట పోటీలో తెలుగు రైతుబిడ్డకు ప్రథమ బహుమతి

చక్కెర ఉత్పత్తి చౌకగా సాగడానికి సహాయపడాలని వ్యవసాయమంత్రి ఉద్బోధ

మదరాసు, సెప్టెంబరు 17: చెరుకు ఉత్పత్తిదారు జిల్లాలో తిక్కువ వ్యయంతో చెరుకును పండించి చౌకగా చక్కెరను ఉత్పత్తిచేయుటకు తిలపెట్టాలని నుదరు సు వ్యవసాయ మంత్రి డా॥ ఆర్. వాంకటగోడగారు నిన్న పాయంత్రం గిండీలోని జిల్లా వ్యవసాయ ఆఫీసుధికారులతో 1952 సం చెరుకుపంట పోటి బహుమతుల ప్రదానోత్సవానికి అధ్యక్షతవహిస్తూ విజ్ఞాపన చేశారు.

తూర్పుగోదావరి పామర్లకోటప్రక్కన శ్రీ బొల్లా పాపారావు అనే అయన ఎకరానికి 107 టన్నుల 270 పౌనుల చెరుకును పండించినందుకు ప్రథమ బహుమతి కింద వెయ్యి రూపాయల నగదు, వందరూపాయల బంగారుపతకం పొందాడు రెండవ బహుమతి ఉత్తరార్కాడుజిల్లా చిన్నవారిగం గ్రామవాసి శ్రీ ఏ కృష్ణస్వామికి లభించినది. అతనికి నగదు రూ. 750 మిగ్గా బంగారుపూతయిచబడిన పతకము యివ్వబడింది అతను యకరానికి 103 టన్నుల 1580 పౌనుల చెరుకు పండించాడు. దక్షిణార్కాడుజిల్లా రాధాపురంవాసి శ్రీ టి కోదండరెడ్డియారీ రూ. 500 నగదు, బంగారుపూతగల ఒక పతకమును మూడవబహుమతిగా పడసినవాడు అతడు ఎకరానికి 99 టన్నుల 758 పౌనుల చెరుకు పండించగలిగాడు.

వ్యవసాయాభివృద్ధిశాఖ శ్రీ యం యస్ శివరామన్ గారు చెరుకుధరల విషయంలో మిల్లులకారు చెరుకు ఉత్పత్తిదారు ఉభయులూ దక్షిణ ఇండియా చక్కెరమిల్లులసంఘంవారి నిమ్మాణాలన్నిటిని అంగీకరించినందుకు సంతోషము తెలియజేస్తూ యీ మాత్రం భారతదేశం అంతటా వర్తులకు అంగీకారముగా నుండగలదని ఆశించారు.

డా॥ వాకటగోడగారు విశేష చెరుకుపంటలను పండించిన వ్యవసాయదార్లకు బహుమతులు పంచి పిట్టవారల కృషిని ప్రశంసించి వారిని అభినందించారు వి దేశాలనుండి చక్కెర దిగుమతిగురించి ప్రసావిస్తూ భారతదేశం అవసరాలకే కావలసినంత చెరుకును దేశంలోనే ఉత్పత్తిచేసు కోవచ్చునని యీ విషయమును పరిశీలించుదార్లు శ్రద్ధగా ఆలోచించి తిక్కువ వ్యయంతో చెరుకుపండించి చౌకగా చక్కెరను తయారుచేయుటకు ప్రయత్నించాలని కోరారు.

వరదవల్ల పాట్నాకు ఉపద్రవం

నదిలో పెద్ద గండి

పాట్నా, సెప్టెంబరు 16 పూన్ పూన్ నది ముదటి కరకట్టలో 100 అడుగుల పొడుగు గండి పడడంవల్ల దక్షిణమునుంచి బీహారురాజధాని అయిన పాట్నాకు ఉపద్రవం ఏర్పడింది ఈ గండిమీదుగా వరదనీరు పట్టణం వైపు శీఘ్రంగా వ్యాపిస్తున్నది రాజధానిని రక్షిస్తున్న రెండవ కరకట్టమీద, 4½ మైళ్ళ కరకట్టమీద వున్న ద్వారాలన్నిటినీ మూసివేశారు కరకట్ట పల్లిస్థితాన్ని విరుపు చేయడానికి యిసుక సంచులు పేర్చంగా వుంచారు.

గత 24 గం॥ లో పూన్ పూన్ నది వరద 8 అంగుళాలు హెచ్చింది ప్రమాదం సూచించేమట్టానికి నీరు 2 అంగుళాలు మాత్రమే తక్కువగా వున్నది.

పాట్నా పైభాగాన తిక్కువ నది కరకట్టను మరమ్మతు చేశారు పెట్రోమాక్సులీపాలు పెట్టుకుని పబ్లిక్ పనుల్చూచు కార్మికులు రాత్రి అంతా కాపలా కాస్తున్నారు. శంకర్ బాగ్ కరకట్ట పొడుగునకూడా యిట్టి కాపలా కాస్తున్నారు. పై అధికారులు కట్టతిప్పి చేసి, దాన్ని బలపరుస్తున్నారు.

గంగానది వరద తిగ్గడం సూచిస్తూ మరి ఇంజనీర్లు భావిస్తున్నారు. ఈపం పూన్ నది ఫతేపూర్ వద్ద గంగానదిలో సంగమిస్తుంది గంగానది మహా ఉధృతంగా పొంగడంవల్ల పూన్ పూన్ నది నీరు గంగలో కలవడానికి వీలుకలుగక లేదు. ఇప్పుడు గంగవరద 8 అంగుళాలతగ్గడం వల్ల పూన్ పూన్ నది నీరు గంగలోనికివెళ్లి వీలవుతుందని ఇంజనీరు తెలుస్తున్నారు వారు తేలకపోతే గంగవరద తగ్గితూలుంది ప పాట్నాలో 8 ప్రదేశాల్లో మొత్తం 36 యిళ్లు కూలిపోయినవి

ముజఫర్‌పూరు జిల్లాలో వరదలు

గత 5 రోజులలో ధారాళంగా వానకురవడంవల్ల ముజఫర్ పూరు జిల్లాలో గండకీనది వరద 8 అడుగులు హెచ్చింది 8 వదులు వరదలో వున్నట్లు జిల్లాలోతిట్టు ప్రాంతాలనుంచి వార్తలువచ్చాయి పైర్లకు విస్తారంగా నష్టం కలుగుతుందని భయపడుతున్నారు.

ఉస్మానియాలో ప్రతాప రెడ్డిగారి స్థానం

జగన్నాథరావు చందార్కిగారి ఎన్నిక

హైదరాబాదు, సెప్టెంబరు 16 సురవరం ప్రతాపరెడ్డిగారి మరణంతో ఉస్మానియా విశ్వవిద్యాలయమందు ఏర్పడ్డ ఖాళీకి హైదరాబాదు కాపవ పభివారు మాజీమంత్రి జగన్నాథరావు చందార్కిగారిని ఎన్నుకొన్నారు చందార్కిగారికి 76 వోట్లూ, ఆయనపై పోటిచేసిన అంబటి రావుగారికి (యునైటెడ్ పీపుల్స్ పార్టీ) 69 వోట్లు వచ్చాయి (స్వ వి)

కొరియా రాజకీయ సమావేశం

సఫలంచేయ ఉత్తర-కొరియా సంకల్పం

లండన్, సెప్టెంబరు 16 యుద్ధవిరమణ సంప్రదింపులు మూసివేట్టే ఓర్పును దూసి, కొరియా రాజకీయ సమావేశాన్ని జయప్రదం చేయటానికి ఉత్తర కొరియన్లు సంకల్పించుకున్నారని ప్యోంగ్యాంగ్ రేడియో రేడియో ప్రకటించింది. శాంతిని పొందింపటానికి ఇండియా ప్రయత్నిస్తున్నది కనుక సమావేశంలో ఇండియా పాల్గొనటం సహజంగా అవసరమే అవుతుందని ఆ రేడియో ప్రకటించింది

ఉత్తరకొరియా సమితి ఏర్పాటను విరోధిస్తూ పంపిన సందేశంలో ఇండియా వంటి తటస్థదేశాలను అన్నిటికాని ఇతర దేశాలను కోర్కొనలేదని సమితి కార్యదర్శి హామర్ షెల్డు రేడు న్యూయార్క్‌లో వెల్లడించారు

రాజకీయ సమావేశపు ఏర్పాటులో తన ప్రతినిధిగా వ్యవహరించటానికి అమెరికా విదేశాంగమంత్రి డలెస్ రేడు ఆర్థర్ డీన్‌ను నియమించారు

పశ్చిమరాజ్య సైనికుల్లో సంచలనం

వాషింగ్టన్, సెప్టెంబర్ 16 కొరియాయుద్ధ ఖయిదీలుగా ఉండి విడుదలయిన 520 మంది ఖయిదీలను తీసుకుని స్టారియాన్ నౌక నెడిక్కడికి వచ్చింది ఈ సైనికుల్లో సగభాగం కమ్యూనిస్టు సిద్ధాంతి బోధనలకు లోబడిపోయినట్లు తెలుస్తున్నది.

రేడు హాంకాంగ్ సమీపంలో కొరియా నుంచి ఫ్రిగేడ్ వెడుతున్న ఒక బ్రిటిష్ సైనిక రవాణా నౌకలో నుంచి ముగ్గురు సైనికులు సముద్రంలో దూకారు వీరు ముగ్గురూ మాజీ యుద్ధఖయిదీలేనని తెలుస్తున్నది వీరు ముగ్గురూ రక్షింపబడ్డారు.

ఆంధ్ర సరిహద్దుల వివరాల సేకరణకు ప్రత్యేక కమిటీ

మదరాసు, సెప్టెంబరు 17: "సరిహద్దులను సరిచేయుటకు ఇండియా ప్రభుత్వంవారు నియమించబోయే సరిహద్దు నిర్ణయ సంఘము ముందుంచుటకు ఆంధ్ర సరిహద్దులు, సరిహద్దుల్లో వారికి గల హక్కు తుకాలుగురించిన వివరాలు సేకరించుటకు" ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్నటిసమావేశంలో ఒక కమిటీని నియమించింది

క్రియుతులు కళా వెంకటరావు, యన్ పి దంగ్రాయనాయుడు, ఉకలాపు ఉక్కణదాసు, బెందికూర్మన్న, పి గోపాలరెడ్డి (తిరుత్తణి) పి లోకిరెడ్డి (ఆదోని) హార్దగిరి రామలింగారెడ్డి (బళ్ళారి) కమిటీలో సభ్యులుగా వుంటారు.

'కాశ్మీర్‌ను అగ్రరాజ్య రాజకీయాలకు దూరంగా వుంచాలి'

పాక్ ప్రధానికి తాము చేసిన సూచనలపై ప్రజాసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: కాశ్మీర్ సమస్యను అగ్రరాజ్య రాజకీయాలనుంచి ఎడంగా వుంచాలని తాము పాకిస్తాన్ ప్రధానికి దాపరికం ఏమీ లేకుండా చెప్పినట్లు ప్రధాన మంత్రి నెహ్రూ ఇవ్వాళ ప్రజాసభలో తెలిపారు

మీరూ మేము కలిసి ఈ సమస్యను పద్దుబాటు చేసుకోవలసి వస్తే, అట్లా చేసుకోవాలని అందరమూ కోరుతున్నాము కాబట్టి, ఇట్లా చేయడానికి మనం ప్రయత్నించాలని చెప్పినట్లుకూడా నెహ్రూ స్పష్టపరిచారు.

నెహ్రూ ఈ విషయం చెప్పడంతో పరిషత్ కిటకిట లాడుతున్న సభాస్థలి హర్షధ్వానాలతో మారుమ్రోగింది.

అజ్మీర్ మిమిట్ చాలా పెద్దదగిన మనిషి అనీ అయినంతో తమకేగాక ప్రాతికూల్యం లేదనీ నెహ్రూ అన్నారు. అయితే ఎంతో పెద్దదగిన మనిషి పైపప్పటికీ జనజీవితానికి సాక్షిగా ఒక ప్రతినిధి పంపుతామని అగ్ర రాజ్యాలు మనలను అడిగడం భాగ్యం కాదని కూడా తాము మహమ్మదలీతో చెప్పామన్నారు.

ప్రజాసభలో విదేశాంగ విధానంపై చర్చ నుపక్రమిస్తూ నెహ్రూ ఈ విషయం పెల్లడించారు కాశ్మీర్‌ను గురించి నెహ్రూ ఇంకా ఇల్లా అన్నారు ఇది ఎప్పుడూకూడా కొంత భూమి భారతదేశంలో వుండడమూ వుండకపోవడమూ అనే సమస్యకాదు మన రాష్ట్ర రాజ్యాదర్శానికి దీనికొక చిహ్నంగా మనం ముందటినుంచీ కూడా ఎంచుతున్నాము కాశ్మీర్‌లో అధిక సంఖ్యాకులు ముస్లిం లైనప్పటికీ వారంతా తమంతట తాము ఇచ్ఛాపూర్వకంగా భారతదేశంతో కలిసి వుండడానికి నిశ్చయించడమే ఇందుకు కారణం పాకిస్థాన్ ద్విజాతిసిద్ధాంతాన్నను సరించే మనం ఈ సమస్యను పదిలించుకొన్నటయితే, భారతదేశంలోనూ, తూర్పు పాకిస్తానులోనూ కూడా కోట కోటి ప్రజలకు పెద్ద ఇబ్బందికలుగుతుంది అందువల్ల ఎన్నో దుష్పరిణామాలు వుంటాయి మాను పటిన పాతగాయాలన్నీ మళ్ళీ రేగవచ్చు తుభవిష్యత్తును నిర్ణయించుకోలేకపోవడం కాశ్మీర్ ప్రజలే అయితే వారు సక్రమ మార్గాన, సక్రమమైన నిర్ణయం చేయాలి పాకిస్తాన్ పత్రికలు కోరే విధంగా కాదు

కాశ్మీర్ తంతిశాఖ భారతాధీనం

శ్రీనగర్, సెప్టెంబరు 16 కాశ్మీరు తంతి, టెలిఫోన్ శాఖ నేడు భారత ప్రభుత్వాధీనం చేయబడింది. ఇది పరస్పర అధికారదత్తి సమాధాన మరతులు మనసరించి జరిగింది

పెప్సూలో రాష్ట్రపతి పాలన పొడిగింపు

ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: పెప్సూలో రాష్ట్రపతి పాలనను మరో 6 నెలలపాటు పొడిగించడానికి ప్రజాసభ ఇవ్వాళ ఆమోదం తెలిపింది. అక్కడి వెంటనే ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదన పరిగణనకు రాలేదు హోం మంత్రి కైలాసనాథ్ కట్జూ ఎన్నికలు వాయిదా వేయాలని ప్రభుత్వ అభిలాష కాదనీ, అయితే పరిస్థితులు జరుపుతామని మాట ఇవ్వలేమనీ అన్నారు.

హోస్పేట కాస్మాపాలిటన్ క్లబ్

హోస్పేట, సెప్టెంబరు 15 మద్రాసు రాష్ట్ర సహకార శాఖ మంత్రి డి సంజీవయ్యగారు స్థానిక కాస్మాపాలిటన్ క్లబ్ భవనంలో కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టరు వి. ఆర్ ఆచారిగారు సభికులకు స్వాగతం చెప్పారు రావుబహద్దూర్ శ్రీ ఎ డి కాండబరాయ ముదల్యార్ క్లబ్ కార్యకలాపాలు సభలో వివరించారు

'కమ్యూనిస్టులతో పొత్తు కుదరదు'

కేరళ పి. ఎస్. పి. నాయకుని విస్పష్ట ప్రకటన

త్రివాండ్రం, సెప్టెంబరు 16: కమ్యూనిస్టులు ప్రబలంగావున్న విద్యావంతుడు నాయకుడు శ్రీ టి వి థామస్ గతరాత్రి ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ తాను పిళ్ళైను కలుసుకుని కేరళలో పి ఎస్ పి-విద్యావంతుల కూటమి కుదుర్చుకోవలసిందిగా కోరారు.

కమ్యూనిస్టులతో పొత్తుపెట్టుకోకపోతుడమే పి ఎస్ పి విధానమని తాను పిళ్ళై థామస్‌తో చెప్పినట్లు తెలుస్తున్నది.

"మా కూటమి నిర్ణయ నిర్ణయం ప్రతిపాదిస్తే పి. ఎస్ పి. దానికి ప్రతికూలంగా ఓటు చేస్తుంది పి ఎస్ పి-కాంగ్రెసు కొలిబిరమను విషయమై నేను ఏమీ చెప్పజాలను ఆంధ్రరాష్ట్ర సంబంధంలో చేసినటు తూనిషయంలో పి ఎస్ పి. అధికారిక వర్గంవారు నిర్ణయం చేయాల్సివున్నది" అని పిళ్ళై గారు యం పి వి వారితో అన్నారు.

కేంద్రానికి రాష్ట్రాల బాకీ మొత్తాలు

ప్రజా సభలో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: 1953 మార్చి 31 తే వివిధ రాష్ట్రాలూ భారత ప్రభుత్వానికి మొత్తం 382 కోట్ల 47 లక్షల రూపాయల బాకీపడి వున్న వని ప్రజాసభలో ఈవేళ ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు

పంజాబు 77 68 కోట్లు, బెంగాలు 53 56 కోట్లు, మదరాసు 47 77 కోట్లు ఉత్తర ప్రదేశ్ 39 64 కోట్లు, బొంబాయి 27 89 కోటు, ఒరిస్సా 27 25 కోట్లు, బీహారు 14 06 కోట్లు, మధ్య ప్రదేశ్ 18 79 కోట్లు, ఆసామ్ 2 48 కోట్లు, హైదరాబాదు 8 48 కోట్లు, మధ్య భారత్ 1 55 కోట్లు మైసూరు 7 15 కోట్లు, పెప్సూ 8 11 కోట్లు, రాజస్థాన్ 5.76 కోట్లు, సౌరాష్ట్ర 3 54 కోట్లు, తిరువాంకూరు-కొచ్చిన్ 21 89 లక్షల రూ బాకీపడివున్నాయి

బట్టల ఎగుమతికి లైసెన్సులు

బొంబాయి, సెప్టెంబరు 16: పత్తి నేత్తు దుప్పట్లు,మిసహా లైసెన్సులు యివ్వదగిన అన్నిరకాల ప్రతి బట్టల ఎగుమతికి ధారాళంగా లైసెన్సులు యిచ్చే తేదీని 1954 సం॥ జూన్ 30 వరకు పొడిగించినట్లు ఎగుమతుల కంట్రోలరు ఈవేళ ప్రకటించారు. ఎగుమతి లైసెన్సులిచ్చే తేదీని మిగిలిన ఈసం తిప్పరాంతం వరకు పొడిగించారు ఇప్పుడు 1954 జూన్ 30 వరకు పొడిగిస్తున్నారు లైసెన్సులిచ్చే పద్ధతులు, లైసెన్సింగ్ పద్ధతులు యథాపూర్వకంగా వుంటవని ప్రకటన తెలుపుతున్నది

ఫతేమీ పలాయనం' సిరియా జోర్డాన్ జోక్యం?

టెహరాన్‌పత్రిక ఆరోపణ:

టెహరాన్, సెప్టెంబర్ 16: ప్రస్తుతం కైరోకు తప్పించుకునిపోయినట్లు చెప్పబడుతున్న మాజీ ఇరాన్ విదేశాంగమంత్రి హుసేన్ ఫతేమీ జోర్డాన్, సిరియాలు రాయబారి కార్యాలయాలతో సాన్నిహిత్యం వల్ల పారిపోగలిగినట్లు ప్రభుత్వపక్షానికి చెందిన దినపత్రిక 'అతేఫ్' నేడు ఆరోపించింది. ఇదే కనుక నిజమయితే ఆ దేశాల ప్రతినిధులను టెహరాన్ నుంచి పంపివేస్తామని విదేశాంగ కార్యాలయం సన్నిహితవర్గం ఒకటి నేడు తెలియజేసింది.

టెహరాన్ పరిసరాలయిన వెంటనే ఫతేమీ జోర్డాన్ ప్రతినిధి కార్యాలయంలో దాక్కున్నారనీ, ఆ తరువాత సిరియన్ ప్రతినిధి ఇంట్లో దాక్కున్నారనీ ఆ పత్రిక ఆరోపించింది

"ఇన్ని చిక్కుల్ని తెచ్చిపెట్టి ఇప్పుడు ఫతేమీ తప్పించుకునిపోయాడు" అని టెహరాన్ అన్నట్లు మరొక పత్రిక 'బాస్ట్ టెహరాన్' ప్రకటించింది

కైరోలోకూడ లేదా?

ఫతేమీ కైరోలోవుంటే అతణ్ణి పట్టి తెప్పించటానికి ప్రయత్నిస్తామని మాజీ విదేశాంగమంత్రి మహా కేడు విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు. ఫర్షియా, ఈజిప్టులకు మైత్రుల అప్పగింత ఒప్పందం లేదనుకు విచారం వల్లడిస్తూ, ఉభయదేశాల స్నేహ సంబంధాలవల అది బాధ్యపడవచ్చునని అన్నారు

అయితే కైరోలోని పర్షియా రాయబారి కార్యాలయంమాత్రం ఫతేమీ కైరోలో లేనన్న మాటనూ కొట్టివేస్తూ ప్రకటించింది ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరుకూడా కైరోలో తమకు ఫతేమీ అక్కడికి వచ్చిన సంగతి తెలియదన్నారు

అసలు ఫతేమీ టెహరాన్‌లోనే ఉన్నట్టు ఒక కైరోపత్రిక నేడు ప్రకటించింది టెహరాన్ నగరం మధ్యభాగంలోనే ఒకచోట తమ విలేఖరి ఫతేమీని కలుసుకున్నట్లు తాను ఉన్నచోటు అధికారులకు తెలుసునని అన్నటూ, ప్రస్తుతప్రభుత్వానికి వ్యతిరేకంగా తాను చేస్తున్నట్లు ప్రకటన అవుతున్న కరపత్రాలన్నీ కమ్యూనిస్టులు ఎత్తుతేలయినట్లూ ఫతేమీ అనిలేఖరితో చెప్పారట.

తిరిగి మరొకమార్పు?

"పర్షియా విదేశాంగ విధానంలో మార్పురాకతప్పదు దానికోసం నేను ఎదురుచూస్తున్నాను" అని ఫతేమీ అన్నట్లుకూడా ఆ పత్రిక ప్రకటించింది

ఢిల్లీలో తుంగభద్ర ప్రాజెక్టు సమావేశం

మద్రాసు, సెప్టెంబరు 17: "నేడు ఢిల్లీలో జరిగే తుంగభద్ర ప్రాజెక్టు సమావేశంలో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ దృక్పథాన్ని తెలియజేయడానికి ఎన్ దక్షిణమూర్తిగారు విన్న కాతి ఢిల్లీ వెళ్ళారు సమస్త రాష్ట్రంపక్షాన ఇర్రిగేషను చీఫ్ ఇంజనీరు ఎల్ వెంకటకృష్ణయ్యగారు, ఎలెక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీరు బుజుసు రామమోహనరావుగారు పాల్గొంటున్నారు ఆంధ్ర ప్రతినిధి త్రివేది సలహా సంఘంవారు మూడవ విచ్చారు" అని ఆంధ్ర వ్యవహారాల కార్యదర్శి ఓబుళంపల్లి పుల్లారెడ్డిగారు ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఆంధ్ర గవర్నర్ నియామకం

ఆంధ్ర గవర్నరుగా త్రివేదిగారి నియామకం 20 వ తేదీ ప్రాంతాల రాబట్టవచ్చారు విన్నను ఇవాళ సలహా సంఘంవారు మరికొన్ని శాఖల విధిజననుగూర్చి చర్చించారు

నడబడుట లేదు

బచ్చు సుబ్బారాయుడు శెట్టి.
వయసు: 19 సంవత్సరములు

సోమ నలుపు దాయ, ఎడమ చెయ్యి రెట్టకు ఎముక విరిగి అంగవైకల్యమేసిన తెలుపు గుర్తు కనుమ కొంచము వస్సని చెయ్యి ఎడమ మోకాలుకుక్రిందిభాగమున ఆపరేషన్ చేసిన తెలుపు మచ్చ 13-8-53 తేదీనుండి కనబడుటలేదు ఈ క్రింది అడ్రసువారికి ఒప్పచెప్పిన బాక్షీ, అర్చుకు యిచ్చి, బహుమతి రు. 216/-లు యివ్వబడును

తమ్ముడు: నీవు పోయినప్పటినుండి అమ్మనాయన తీరని దుఃఖములో యున్నారు నీవు మంచివాడవని అందరికి తెలిసియు గ్రహములు దాలని కాలమున యెట్టివారికైనను కష్టములు తప్పవని అనుకున్నారు వీతప్పేమియులేదు తల్లిదండులకు మన మెడుగుగాయుండిన కొటి దరమున్నట్లునంతోషింతురు తండ్రి మనమ్ము చెరి విన్నే కలవరించుతూ వున్నాడు మోహనుడు సుబ్బారాయని అన్నను చూచ వని అడుగుతూవున్నాడు నీవు వచ్చు వరకు మంత ద్రవ్యము ఖర్చు అయినను వెదుకుతానే వుంటాము మనము తల్లి దండ్రుల సేవచేయుచు జీవుంటం గౌరవము కాపాడుకొనుట ధర్మము కాన నీ అభిప్రాయమును మార్చుకొని అందరియందు ప్రేమతో తక్షణం వచ్చిన తల్లిదండ్రులు సంతోషించెదరు. లేకున్న వారి పరిస్థితి యేమగునోయని భయపడుచున్నాము

బచ్చు రామయ్య సుత్త,
కమలాపురం, కడప జిల్లా

దక్షిణ రైల్వే.

పెండరు నోటీసు

పబ్లిక్ పెడ్డులు, అప్పడపు (ఎ. జి హార్కు) వంటనెయ్యి సప్లయి

పై అయిటమలలో 8-వ అయిటము వంట నెయ్యి (శుద్ధముగా పి జి. మార్కు) సప్లయి చేయ నలసిక ప్రదేశము మద్రాసు. 8 9-1953 తేదీ ఆంధ్ర పత్రికలో ప్రకటించినట్లు మధురై, తిరుచినాపల్లి, కోయంబత్తూరు, తెనాలి గుంతకల్లులవద్ద గాను అయినా కూడా పై పెండర్లవద్ద సప్లయి చేయుటకు పంత్ర పెండర్లు కూడా ఆలోచించబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు పెండెంటు.
16 9-53 మద్రాసు.

కాకినాడ డిస్ట్రిక్టు ముఖ్యకోర్టులో

O. P 38/1953

పిటిషనర్లు: 1. తాడేపల్లి సుబ్బారావు. 2 యిం శోగయ్యశాస్త్రి పైన గార్డియను సుబ్బారావు పాలు అంబాజీపేట

రెస్పాండెంటు: పాలూరి శేషమ్మ పాలు అంబాజీపేట

పిటిషనర్ల తండ్రి లేటు పద్మనాభం గారు ఇన్సూరెన్సు చేయించిన ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ నెం. 2847దు పాలసీకింద రావలసిన సొమ్ము రు 600-0-0 లక్ష్మి అయినయొక్క ప్రావిడెంటువండుతాలూకు 1000 0 0 లక్ష్మి పిటిషనర్లు వచ్చుటకే నిమిత్తం సర్టిఫికేట్ యివ్వవలసిన కోర్టు పిటిషనర్లు పై కోర్టులో వరభాస్తు చేసివున్నందున అందుకు ఆక్షేపణలు గల వారు 21-9-1953 తేదీ సంకటం తేదీని వగల 11 గంటలకు పైకోర్టుకు హాజరై తెలియచేసుకోవలెను.

యు వి సత్యనారాయణమూర్తి.
దేవులపల్లి జానకీరామయ్య,
కాకినాడ.14 9 53 పిటిషనర్ల అడ్వకేట్లు.

ఉద్యోగస్థులతో 'కూడి కుడుచు' ఖద్దరు

పేరు ముగ్గురు సైనికులు

వాషింగ్టన్, సెప్టెంబరు 16: కొరియా యుద్ధ ఖయిదీలేనని తెలుస్తున్నది వీరు ముగ్గురూ రక్షింపబడ్డారు.

20 కోట్ల ఖరీదుచేసే ఖద్దరు

సాలుకు ఉత్పత్తి చేయడానికి పథకం: బోర్డు అధ్యక్షుని వివరణ

బొంబాయి, సెప్టెంబరు 16 5 ఏళ్ళ అనంతరం సాలుకు 20 కోట్ల రూపాయల విలువచేసే ఖద్దరు ఉత్పత్తిచేసే పథకాన్ని ఖాదీబోర్డు తయారు చేసిందని ఆ బోర్డు అధ్యక్షుడు శ్రీ వి ఎల్ మెహతా ఈ వేళ యిక్కడ ప్రభుత్వ సభ్యుల కొనుగోలు సంఘంవారికి తెలియజేశారు

'ఈ సంవత్సరం మూడుకోట్ల రూపాయలు విలువచేసే ఖద్దరు ఉత్పత్తి అవుతుందని ఆశిస్తున్నాము ఈ ఉత్పత్తిలో ఒకకోటి రూపాయలు విలువచేసే ఖద్దరు చైనా ప్రభుత్వంవారు కొనాలి' అని మెహతాగారు కోరారు

తరువాతి జరిగిన దర్శనలో గ్రామాలను స్వయంసమృద్ధం చేయడానికి, నిరుద్యోగమును నివారించడానికి ఖద్దరు యోగ్య ముఖ్యమైనదో మెహతాగారు వివరించి చెప్పారు

సంఘంవారితో దుట శ్రీ కె సి బఖెల్ గారుకూడా తమ అభిప్రాయాలను పలడించారు సరుకుల కొనుగోలు యే ప్రాంతాలను నిశ్చేంద్రీకృతం చే

పిడ్డముగా కన్నట్టియు దిగుమతి కాబోవు వట్టియు జర్మనీదేయు, OOB బ్రాండు ఆర్ట్ అల్ట్రామెరైన్ బ్లూ Ultramarine Blue అమ్మకమునకుసిద్ధంగానుంది వెంటనే దరలు వగైరాలకు వ్రాయండి - బాక్సు నెం 4/1636 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1

దక్షిణ రైల్వే

రాయపురం రైల్వే స్టాకు డిపో వద్ద ఖాళీ గోనె సంచులు క్రయము చేయుటకు టెండర్లు.

30-11-1953 తేదీతో అంతకు మునుపటివరకు గాని, తరువాత గాని గ్రేయిజ్ పాత్ర అర్హతపత్రము రుజువు చేసినయెడల అంతివరకు గాని పై రెంటిలో యేది ముందుఅయిన అంతివరకు రాయపురం రైల్వే స్టాకు డిపోవద్ద ఖాళీగా నిల్వ చేసి యుంచబడిన గోనె సంచుల క్రయము చేయుటకు సీలు చేసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి

2 ఉపయోగించిన గోనెసంచులను రాయపురం రైల్వే స్టాకు డిపోవద్ద క్రయము చేయుటకు టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. ఈ ఫారము ఖరీదు క్రింది రు 1/- ఒక రూపాయి మాత్రమే) మద్రాసు, పార్కు టౌన్‌లోని ఈ రైల్వే, పే-మాస్టరు అండ్ కాషియర్ వద్ద చెల్లించవలెను

3 టెండర్లు పంపదలచిన వారు, మద్రాసు పార్కు టౌన్, దక్షిణ రైల్వే, పే-మాస్టరు అండ్ కాషియర్ కు ఫారము ఖరీదు చెల్లించి, పొందిన అఫిషియల్ రశీదు చూపి దిగువ పుంతెకము చేసిన వారి అఫీసుమండి మరతులు, నిబంధనలతో పాటు గల టెండరు ఫారము పొందవచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు

4 నిర్ణీతమైన ప్రాఫార్మాలో ఒరిజినలులో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటు దాఖలు చేయుట, టెండర్లు గమనింపబడుటకు ముఖ్యావసరము. రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటు ప్రాఫార్డాదిగువ పంతికలదాకా అఫీసు మండి ఉచితంగా పొందవచ్చును

పన్ను విధింపదగిన ఆదాయము లేక, అందువల్ల పన్ను చెల్లు చెల్లించినట్టి సర్టిఫికెటు నిర్ణయించిన ప్రోఫార్డాలో పంపలేని టెండరుదార్లు ఆ విధముగా ఒక ప్రమాణ మూలకమైన అఫిడవిటును, దాని యథార్థతను గురించి ఆయా ఇన్‌కంటాక్సు అఫీసరుచేత గూడ పంతికం చేయించి, దాఖలు చేయవలెను

5. 28 9-1953 తేది సాయంత్రము 3 గంటలలోగా టెండర్లు పూర్తి చేసి దాఖలు చేయవలెను.

కంట్రోలర్ అఫ్ గ్రైన్ పాస్సు, కంట్రోలర్ ఆఫ్ గ్రయిజ్ పాస్సు ఆఫీసు, మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1 15-9-1953

విశాఖపట్నం సబ్ కోర్టులో
O. S. 74/1952 E P 25/1958
డిక్రీ హోల్డర్: కలెక్టర్ అప్పలనరసింహ జడ్జిమెంటు డెట్టర్లు: యిమంది కన్నయ్య వగయిరా

వేలము ప్రకటన

ఈ నెంబరు జడ్జిమెంటు డెట్టర్లు శ్రీ విశాఖపట్నం తాలూకా గోపాలపట్నం గ్రామంలో యున్న తమకు ఇండియన్ మెన్యూరు మరియు బోకు మిల్సు అందుల మిషనరీతో సహా యమన్నూ విశాఖపట్నం టౌనులో చౌదారా రోడ్డులో యున్న 9/64 9/465 డోరు నెంబరు గల పెంకుటి యిల్లున్నూ విశాఖపట్నం టౌనులో చౌదారా రోడ్డులో యున్న 9/64 9/465 డోరు నెంబరు గల పెంకుటి యిల్లు కోర్టువారి మదింపు రు 2,000/-

పదరు ఆస్తులు రెవన్యు అధికారులో వేలం కావలసును

(సం) జి రామమూర్తి,
డిక్రీ హోల్డర్స్ అడ్వొకేటు,
29 9 53 విశాఖపట్నం

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలోగుణము
ఈశ్వర సార్వశిరోజమూర్తి

"మహిళలు పొదుపు అలవరచుకోవాలి"

విజయవాడ సభలో శ్రీమతి భారతీరంగా ఉద్బోధ

విజయవాడ, సెప్టెంబరు 15: పనిమంగా డబ్బు పొదుపు చేసే అలవాటు కలవారైన స్త్రీలు ఇంకాలాంటెం ఎక్కువడబ్బు ఆదాచేసి పంచవర్ష ప్రణాళిక పథకంగా అమలుజరగడానికి సహాయపడాలని అఖిలభారత స్త్రీల సేవింగ్స్ ఆంధ్రశాఖ అధ్యక్షురాలు శ్రీమతి భారతీదేవి రంగాగారు నిన్న ఇక్కడజరిగిన ఆంధ్రరాష్ట్ర స్త్రీల సేవింగ్స్ సలహాసంఘ సమావేశంలో అన్నారు రాష్ట్రంలోని పలుప్రాంతాలనుంచి సలహాసంఘ సభ్యులు ఈ సమావేశానికి హాజరైనారు

సమావేశంలో శ్రీయుతులు పి కమలమ్మ, కొండా పార్వతీదేవి, మూల్పూరు చుక్కమ్మ, బత్తుల కామేశ్వమ్మగారలు మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి కె కొమల, సహాయ కార్యదర్శిని కోడూరు సీతామణి, పి శేషమ్మ, వసుంధరాదేవి, ఎస్ అన్నపూర్ణమ్మ, ఎ మాలతీదేవి గారలుకూడా పాల్గొన్నారు సభకు శ్రీమతి భారతీదేవి రంగాగారు అధ్యక్షురాలి వహించారు ఆమెకు స్టెనోగ్రఫీ సలహా సంఘం కార్యదర్శి శ్రీమతి ఆర్ సి హెచ్ మనోహరం ప్రభృతులు స్వాగతమిచ్చారు.

స్త్రీలు డబ్బు పొదుపుచేసి జాతీయాభ్యుదయ కార్యక్రమాలకు ధనం సేకరించవలసిన అవసరంగురించి శ్రీమతి భారతీదేవి రంగాగారు సమావేశంలో వివరించారు.

ఆంధ్రరాష్ట్రంలో యీ పుణ్యమను వ్యాప్తికిగాను విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు విశాఖపట్టణం, ఉభయగోదావరి జిల్లాలకు రాజమండ్రి, కృష్ణా జిల్లాకు విజయవాడ, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు గుంటూరు, కేంద్రాలుగా ఈ సమావేశంలో నిర్మాయించారు రాయలసీమకు కేంద్రం తిరువాతి నిర్మాయించబడగలదు

గుంటూరు స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అమ్మణ్ణమ్మ, కారదా నికేతనం ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్ భానిజ్రీదేవి, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజిప్రిన్సిపాల్ శ్రీమతి టి వసుంధరాదేవి, అనకాపల్లి పురపాలకసంఘం పుపాధ్యక్షురాలు శ్రీమతి గ్రంథి రాజకుమారి, శ్రీకాకుళం స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి దామోదరం, ఏలూరు స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ గారలను ఈ సమావేశంలో రాష్ట్ర సలహాసంఘ సభ్యులుగా చేర్చుకున్నారు.

గోదావరి వరదబాధితులకు పత్తేర సహాయమందించు నిమిత్తము స్త్రీలందరికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానంచేశారు శ్రీమతి భారతీదేవిరంగా, ఆర్ సి హెచ్ మనోహరంగారలు శేటి పుదియం నెల్లూరు పర్యటనకు వెళ్లారు

రాయలసీమ మహాసభ

సెప్టెంబరు 30 న కర్నూలులో ఏర్పాటు

కర్నూలు, సెప్టెం 16: కర్నూలు పట్టణంనుంచి ఆంధ్రరాజధానివిమార్చుటకు జరిగే ప్రయత్నాలను ప్రతిఘటించే నిమిత్తం రాయలసీమ ప్రజాభిప్రాయాన్ని సమీకరించుటకున్నూ, రాయలసీమను ఆర్థికంగా అభివృద్ధిచేయుటకు, రాయలసీమ సర్కారు ప్రజలమధ్య సామరస్యం పెంపొందించుటకు శ్రీ బాగ్ ఒడంబడికను అమలు జరుపవలెనని కోరుటకున్నూ, సెప్టెంబరు 30 వ తేదీన యిక్కడ రాయలసీమ ప్రజల మహాసభ జరుపుటకు నిర్ణయింపబడింది.

జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు పల్లె కేశవరావుగారి అధ్యక్షతన యీ బాగ జరిగిన ప్రముఖ పౌరుల సమావేశంలో యీ నిర్ణయం జరిగింది ఈ మహాసభ జరుపుటకు బి పి పేపారెడ్డిగారు అధ్యక్షులుగా, పి కేశవరావు, ఎస్ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా చల్లా రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా, టి కె అర్ కర్మ, వేణుగోపాలరెడ్డి సంయుక్త కార్యదర్శులుగా ఆహ్వానసంఘం ఏర్పాటైంది శ్రీ కె నాగేశ్వర విశ్వనాథం గారిని, మహాసభ ప్రారంభకులుగా ఆహ్వానించుటకు, పైడి లక్ష్మయ్య (ఎం పి) గారిని అధ్యక్షతన వహించుటకు ఆహ్వానించదలిచారు

యోగానంద తిరగతి

పైలూరు కూర్పు మాడమీదియం దలి పన్నెండుకుల క్షత్రియ యువకుల సంఘభవనంలో యోగానంద తిరగతి యీ నెల 18 వ తేదీ ఉ 6 నుండి 8 గం వరకు జరుగుతుంది

సభలు-సమావేశాలు

విజయనగరం మహారాజా సంస్కృతి కళాశాల విద్యాసంతతి వార్షికోత్సవం యీ నెల 20 వ జరుగుతుందనీ, సభ్యులు, అందరు తప్పక పాల్గొనవలెనని ప్రధానకార్యదర్శి ద్వారకా భీమిడి పాటి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు ప్రకటిస్తున్నారు

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St, Madras

గుంటూరులో నీటి కుళాయిలు

కొత్తగా 400 ఇళ్లకు ప్రభుత్వ అనుమతి

గుంటూరు, సెప్టెంబరు 15 పట్టణంలో 400 ఇళ్లకు నీటి కుళాయిలు యేర్పాటు చేయుటకు అంగీకరిస్తూ మద్రాసు ప్రభుత్వం పుత్తర్వులు పంపింది

ప్రభుత్వం తమ నెనుకటి నిర్ణయాన్ని మార్చుకుని యిలా అనుమతించినందుకు హర్షం ప్రకటిస్తూ నిన్న చేబ్రోలు హనుమయ్యగారి అధ్యక్షతన జరిగిన పురపాలకసంఘ సాధారణ సమావేశంలో తీర్మానించారు

కొన్నిసంవత్సరాల నీటికుళాయిలు కావాలని పంపిన విజ్ఞప్తులను సమావేశంలో చర్చించారు పురపాలక సంఘంవారు యిలా కుళాయిలుయేర్పాటు చేసేదాయం ఎక్కువగాకలదనీ అందుకు అంగీకరించమనీ ప్రభుత్వాన్ని యిదివరలో కోరగా తిరస్కరించబడింది కాని ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని, "ఎనుపప్రాంతంలో పేదకుళాయిలకు, జలయంత్రములకు ఆటంకం లేకుండ, పట్టణానికి నీరు సరఫరాచేసు మిగతినీటిని విద్యాసంస్థలకు, ప్రజాహితసంస్థలకు మున్నగువాటితో పాటు 400 యిండ్లకు మించకుండా కొళాయిలు యివ్వవచ్చునని" జారీచేసిన పుత్తర్వును జి వి పున్నయ్య శాస్త్రిగారు చదివి వినిపించారు

పిదప శ్రీ తోలుమారి నాగభూషణంగారిని గ్రంథాలయ మహాసభలకు ప్రతినిధిగా ఎన్నుకున్నారు

లైటింగు పనివారలకు యింటి అలవెన్సు సిఫార్సు చేస్తు మరో తీర్మానం చేశారు

తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణం

పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని విజ్ఞప్తి

హాస్పేట, సెప్టెంబరు 15: బాంబేదర్ వాలీ కార్పొరేషన్ వారి తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, ఎగువ దిగువ కాలువల నిర్మాణానికి ఒక కార్పొరేషన్ నిర్మాణం చెయ్యాలనీ, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణపథకం పంచవర్ష ప్రణాళికలో చేర్చాలనీ నిన్న మధ్యాహ్నం ఇక్కడ జరిగిన రాయలసీమ డెవలప్ మెంట్ బోర్డు సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి ఎన్ రంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీ సంజీవయ్య, శంకరరెడ్డిగారలు, హెచ్ సీతారామరెడ్డిగారు ఈ సమావేశానికి హాజరైనారు

పగిలేరు ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చి పూర్తిచెయ్యాలనీ కర్నూలులో సిమెంటుఫాక్టరీ నెలకొల్పాలనీ, రాయలసీమ కరువునివారణకు భిట్టాచార్య కమిటీ సూచనల నమలుజరపాలనీ, తీర్మానాలు చేశారు (స్వ, వి)

కర్నూలులో సిటీబస్ సర్వీసు

కర్నూలు, సెప్టెంబరు 16: నిన్నటి ఆదివారంనుంచి ఈ పటణంలో రెండు మూర్గాలలో మున్సిపల్ డిస్పెన్సరీనుంచి బిల్లా ఫ్యాక్టరీవరకూ ఒక మార్గం, రైల్వే స్టేషనుకు మరొకమార్గం-సిటీ బస్సులు నడుపుటకు నిశ్చయమైనట్లు గిడ్ ట్రాన్సుపోర్టు ఆఫీసర్ అప్పారావుగారు మా విలేఖరితో చెప్పారు

కర్నూలుజిల్లాకాంగ్రెసుసంఘం

కర్నూలుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం నియమించే అధికారం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పెండెకంటి వెంకటసుబ్బయ్యగారి కిస్తూ సర్వసభ్య సమావేశంవారు ఇటీవల తీర్మానించారు ఆ తీర్మానం ప్రకారం వెంకటసుబ్బయ్యగారు ఈ దిగువ కార్యవర్గాన్ని నియమించారు:

శ్రీయుతులు ఎమ్ సుబ్బారెడ్డి, కె రామిరెడ్డిగార లుపాధ్యక్షులు, శ్రీ కె ఇ మాదన్న గారు ప్రధాన కార్యదర్శి, శ్రీయుతులు ఎన్ వెంకటసుబ్బయ్య, డి వెంకటరత్నం గారలు సహాయ కార్యదర్శులు, ఇల్లూరి యల్లయ్యశెట్టిగారు కోశాధికారి మరి 18 మంది కార్యవర్గ సభ్యులు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం మొదటి సమావేశం శుక్రవారం సాయంకాలం ఇక్కడ జరుగుతుందని ప్రకటించారు. (స్వ వి)

తిరుపతి బ్రహ్మోత్సవాలలో బస్సు సౌకర్యాలు

తిరుపతి, సెప్టెంబరు 15: ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంలో తిరుపతికి బస్సులను ఇదివరకుకంటె ఎక్కువభాగాలు నడిపించడానికి, ఈ అదనపు ట్రిప్పులను మామూలు చార్జీలకంటె మూటికి 50 పంతులు తక్కువచార్జీలు వసూలు చేయ్యడానికి రోడ్డు రవాణాశాఖ ప్రాంతీయాధికారి తిరుపతి దేవస్థానం అధికారులకు అనుమతిఇచ్చారు.

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు

మరికొన్నిశాఖల వివరాలు

మద్రాసు, సెప్టెంబరు 17 ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంలోని వివిధశాఖలకు కేటాయింపబడిన ఉద్యోగుల వివరాలు కొన్ని (హోం, రెవిన్యూశాఖలకు సంబంధించినంతవరకు) నిన్న ప్రకటింపబడినవి మిగతా శాఖలకు సంబంధించిన ఉద్యోగుల వివరాలు దిగువ ప్రకటింపబడినవి.

పబ్లిక్ వర్క్సు శాఖ

ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించిన వారు

అసిస్టెంట్ సెక్రటరీ (1)

ప్రమోషనుద్వారా శ్రీ కె రామలింగేశ్వరరావు

సూపరింటెండెంట్లు: (11)

జి గోపాలకృష్ణయ్య, బి దేవదత్తం, డి కామేశ్వరరావు, పై నాగభూషణరెడ్డి, ప్రమోషనుద్వారా:- టి తమ్మరాజు, ఎస్ రామమూర్తి, డి వెంకటాద్రి, పి జగన్మోహనరావు, ఎం సుబ్బారావు, జి డి బి సుబ్బారావు, హోంశాఖనుంచి - కె వెంకటరమణ నాయుడు

అప్పర్ డివిజన్ గుమాస్తాలు(25)

జి మాధవాచారి, టి పాండురావు, సి వి. సుప్ప, జి. టి ఈశ్వరరావు కె రామకృష్ణ, ఆర్ రామకృష్ణయ్య, యం సింహాద్రిరాజు, డి వెంకటసుబ్బయ్య, బి ఆర్ వేణుగోపాల్, జి గంగరాజు, డి ఎస్ రామమోహనరావులు, జి. నరసింహారావు, జి నరసింహదాసు, పి రంగారావు, బి ఆర్ గోవిందయ్య, హోంశాఖనుంచి డి నరసింహారావు, బి. ఆర్ కందవలి కుమారి, పి రాజలక్ష్మిగారలు

లోవర్ డివిజను గుమాస్తాలు (12)

పైనో టైపిస్టులు (8) టైపిస్టులు (10) మందిని కొత్తగా తీసుకోవలసి ఉన్నది,

బదిలీ ఉద్యోగులు

అసిస్టెంట్ సెక్రటరీ: (1)

టి పి కోదండరామస్

'లా' శాఖ

ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన వారు

డెప్టీ సెక్రటరీ (1)

శ్రీ డి సూర్యనారాయణ స్వామి గారు.

అసిస్టెంట్ సెక్రటరీ, లేక అండర్ సెక్రెటర్లీ (3):

బి కామేశ్వరరావు, బి ఎ. వెంకటాచలపతి, జె. జయరామారావు గారలు.

సూపరింటెండెంట్లు (8):

ఎస్ బి సుబ్బారావు, కె వీరాస్వామి, బి వి. బి సత్యనారాయణ, హోంశాఖనుంచి డి సుబ్బారావు

అప్పర్ డివిజన్ గుమాస్తాలు(15)

డి బి జోగారావు, బి రామలింగదాసు, ఎస్ కామేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు, కె. నాగరాజన్, పి మారగాడు

హోంశాఖనుంచి

కె శ్రీరామాచారి, బి విశ్వనాథం, ఎస్. పర్వోత్తమరావు, టి రామదాసుగారలు

18 గురు లోవర్ డివిజను గుమాస్తాలు, పైనోటైపిస్టులు నల్గురూ, టైపిస్టులు 11 మందినీ కొత్తగా తీసుకోవాలి

బదిలీ ఉద్యోగులు

డిప్టీ సెక్రటరీ. శ్రీ ఎం. కె నారాయణస్వామి అయ్యర్.

సూపరింటెండెంటు: శ్రీ కె సుందరం

ఆరోగ్య విద్యా స్థానిక పరిపాలనశాఖ

ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన వారు

అసిస్టెంట్ సెక్రటరీలు

ప్రమోషనుద్వారా డి కామయ్య, ఇ ఎల్ జనార్దనరావుగారలు.

సూపరింటెండెంట్లు

(స్థానిక పరిపాలన): జి నాగరత్నం, బి రామమోహనరావుగారలు

(ఆరోగ్య వ్యవహారాలు) టి రామచంద్రరావు, ప్రమోషనుద్వారా, కె బి నారాయణరావు, ఎన్. పి వెంకటసుబ్బయ్య

విద్యావ్యవహారాలు:- కె బసవరావు, అబ్దుల్ గఫూర్.

ప్రమోషనుద్వారా -పి రామకృష్ణమూర్తి, కె భాస్కర రామారావు గారలు

హోంశాఖనుంచి ప్రమోషనుద్వారా:- కె కేశవరావు, టి డి శ్రీధరరావు, టి డి. ప్రసాదరావు

అప్పర్ డివిజను గుమస్తాలు -

స్థానిక పరిపాలనశాఖ:- శ్రీ జి మురుగప్పచెట్టి, ఆరోగ్య వ్యవహారాలు:- బి. రాఘవేంద్రరావు, పి హెచ్ పట్టాభిరామయ్య; పి రామచంద్రరావు, ఎం కేశవరావు; హోం కె వెంకటకృష్ణ; పై, రంగనాయకులు, పి జి శ్రీరాములు, బి ప్రతాప కుమార్

విద్యావ్యవహారాలు - కె రామకృష్ణ, ఎం. భాస్కరరావు.

సికిందరాబాదులో కలరా

16 మంది ఆహుతి

హైదరాబాదు, సెప్టెంబరు 16 సెప్టెంబరు 18 వ తేదీనాడు సికిందరాబాదు మునిసిపల్ ప్రాంతంలో ప్రారంభమైన కలరావ్యాధి ఇంతవరకు 16 మంది ప్రాణాలను ఆహుతి గొన్నట్టు సికిందరాబాదు మేయరు బి బి. గురుమూర్తి గారు తెలియజేశారు.

ఈమూడు రోజుల్లోను మొత్తం 68 కలరా కేసులు అంటు జాడ్యాల ఆసుపత్రిలో చేరినట్లు కూడా ఆయన చెప్పారు కార్పొరేషన్ వారు వ్యాధివ్యాపన నివారణ కార్యాలు యథావిధి సాగిస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు ఇప్పుడు వ్యాధి తిరుగుముఖం పట్టినట్లున్నా ఇవాళ ఒక్కటే ఒక్కకేసు ఆసుపత్రికి వచ్చినట్లు ఆయన అన్నారు

రహస్య రాబడి పత్తా ఇచ్చిన వారికి ఈనాములు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 లెక్కలు రాకుండా దాచబడిన రాబడినిగురించి పత్తా తీయడంలో తోడ్పడినవారికి 1952 జనవరినుంచి ఇంతవరకూ 1,15,225-లు ఈనాముగా ఇవ్వబడ్డాయని డిప్యూటీ ఆర్థికమంత్రి ఎం సి మా ఇవ్వాళ్ల ప్రజాసభలో తెలియచేశారు ఇట్లా ఇవ్వడంలో గరిష్ఠ ప్రమాణాన ఇచ్చిన ఈనాములు 15000-లు అనీ, కనిష్ఠ ప్రమాణాన ఇచ్చింది రూ 100-లనీ ఆయన అన్నారు ఇది బయటపడిన మొత్తాలలో నూటికి 2½ చొప్పున పడిందన్నారు.

లోయర్ డివిజను గుమాస్తాలు

స్థానిక పరిపాలనశాఖ:- కె అనంతాచారి, విద్య, - ఎం పురుషోత్తమరావు, ఆరోగ్యం-ఎం శ్రీరామచంద్రమూర్తి, పదానందమూర్తి

టైపిస్టులు, పైనోటైపిస్టులు - విద్య- డి చలపతిరావు, ఆరోగ్యం -శ్రీమతి కె కమలంతి, ఎస్ శ్రీనివాసులు, ఎస్ చిట్టిబాబు

బదిలీ ఉద్యోగు లెవరూ లేరు.

ఆర్థిక శాఖ

ఆంధ్రరాష్ట్రానికి బదిలీ చేయబడిన వారు డెప్టీ సెక్రటరీ. శ్రీ టి ఇ వీరరాఘవాచారి, అసిస్టెంటు సెక్రటరీ- శ్రీ కె ఎ. అరణాసందం, సూపరింటెండెంట్లు (3) పి ఎస్ సుబ్రహ్మణ్యం, కె శంకరన్ నాయర్, అప్పర్ డివిజను గుమాస్తాలు పల్గురి పేర్లు నిర్ధారణగా లేదు

ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన ఉద్యోగులు:

అసిస్టెంటు సెక్రటరీ (1)

ప్రమోషనుద్వారా శ్రీ పి ఇస్సాన్ ప్రభాకర్.

సూపరింటెండెంట్లు:

ముస్తాఫా అలీబేగ్ ఎస్ సుబ్బరాయులుఅయ్యర్, రెవిన్యూశాఖ నుంచి బి రామస్వామి; పబ్లిక్ శాఖనుంచి బి రామస్వామినాయుడు, ఎం శేషనారాయణశెట్టి, ఎస్ కజపతి రాయ్యారు సుబ్రహ్మణ్యం గారలు

అప్పర్ డివిజను గుమాస్తాలు

శ్రీయుతులు బి కె రామారావు, పి రామమోహనరావు, జి బాలాజీసింగ్, బి. జారాయణరావు, కె నరసింహరావు, కె మోహనరావు, ఎస్ మలేశ్వరరావు, పబ్లిక్ నుంచి, హెచ్ కృష్ణమూర్తి, ఎ ఎస్ సీతారామయ్య, ప్రమోషనుద్వారా బి తిరుమలరావు గారలు

లోవర్ డివిజను గుమాస్తాలు - జి బి. రమేశచంద్రదత్తు, ఎ సుబ్బారావు, పి. కృష్ణమూర్తిగారలు

క్రీడారంగం

కాందిశీకులకు సహాయం

పాక్ పార్లమెంటు సభ్యుల క్రికెట్ ఆట

కరాచీ, సెప్టెంబరు 16: పాకిస్థాన్ కాందిశీక సహాయసంఘ భవనం నిర్మాణానికి ధనం పోగుచేసేనిమిత్తం పాకిస్థాన్ పార్లమెంటు సభ్యులు క్రికెట్ పోటీ జరుప నిశ్చయించారు 18 మంది సభ్యులలో ఒక సమ్మేళన కమిటీ ఏర్పాటయింది.

రేడియో

శనివారం, సెప్టెంబర్ 19 వతేదీ

విజయవాడ

ఉ॥ 6 55 సుప్రభాతం 7 తెలుగున వార్తలు, 7-15 మద్రాసు (బి) వరె 8 ఆంగ్లమున వా.

మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె, 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వా.

సా॥ 5-30 ఈ దరవాగరాజు (గాత్రం) 5 50 బి రామచంద్రరావు వయొలిన్, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 శ్రోతల ఉత్తరాలు 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, మీపు తోచిం (యాపకం) 7 45 మెహరం ((పపంగం), సముద్రుడ్ అబుల్ పలాస్ 8 తీపర జాగరాజు (గాత్రం) 5-50 బి. రామచంద్రం వు. వయొలిన్, 9 ఆంగమున వార్తలు, 9-15 మద్రాసు వరె 9-30 శాస్త్రీయ సంగీతం: కె యస్ వారయణస్వామి వీణ.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 సుప్రభాతం 7 వాద్య సమ్మేళనం, 7-15 తిరుళమున వార్తలు 7-30 పి రమాపతి (గాత్రం), 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మహిళామండలి, 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1 50 గానమంజరి (రి) 2 తిరుళమున వార్తలు, 2-10 మద్రాసు (బి) వరె 2-15 పి కల్పకం, పి శ్యామ (జంటగాత్రములు) 2 45 గానమంజరి 4 మద్రాసు (బి) వరె,

సా॥ 5-30 జ టక్కిణి వీణ 6 ఆంగ్లమున వార్తలు 6-15 ఇందిరా పార్థసారథి (గాత్రం) 7 రామనాటక కీర్తనలు 7-15 తిరుళమున వార్తలు 7-30 మెహరం (తిరుళ ప్రసంగం) 7-40 భక్తిగీతాలు 7-45 జంత్ర సమ్మేళనం ఉచ్చిత్తూర్ సుబ్రహ్మణ్యంపిళ్ళై (రి) 9 ఆంగమున వార్తలు, మద్రాసు అభివృద్ధి ప్రణాళికలు (ఆంగ్ల ప్రసంగం) 9-30 లక్ష్మణపిళ్ళై కృతులు10 పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) వరె 7 తెలుగున వార్తలు 7-15 ఉదయ గానము (రి), 7-30 బాలానందం (రి) 8 మద్రాసు (ఎ) వరె

మ॥ 1 పురందరదాసు కృతులు (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమాలిక (రి) 1-50 తెలుగున వా॥ 2 వీణ: నిలయవిద్వాంసులు 2-15 పిల్లల కార్యక్రమం (తిరుళం) 4 పిల్లల కార్యక్రం (ఆంగ్లం) 4-30 పాశ్చాత్యసంగీతం (రి)

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-15 వాదస్వరం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం మీపు తో చివడేవారి (రూపకం) 7-80 ప్రయాణానుభవములు ((పపంగములు) పి తిరుమలరావు, 7-45 మద్రాసు (ఎ) వరె, 9-30 శాస్త్రీయ సంగీతం: కె యస్ వారాయణస్వామి వీణ.

హైదరాబాదు

ఉ॥ 6 55 (పభాతగీతి (రి) 7 తెలుగున వా॥ 7-15 జ్ఞానానాయుడు, 7-45 భజనగోష్ఠి 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 కైరాదబాన్ కైవ్వాల్ గీత్ 8-45 మాధవరావ్ ఖయాల్ విలక్షణతోడి, 9 భవానీసింగ్ భజన్

మ॥ 12-30 కాన్గరీ (రి) 12 50 మరాటీలో వా॥ 1 భుజలే (రి) 1-10 కృతిమంచి జానపదగేయంవరకూ (రి) 1-50 తెలుగున వార్తలు

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6 భవానీసింగ్, భజన్ 6-10 స్థానిక ప్రకటనలు: 6-15 ఎస్ భారతీబాయ్ వీణ, 6-15 గ్రామసీమ 7 తెలుగున వా॥7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 కన్నడజిల్లాజ్ఞయను (ప్రసంగం) పి తిరుమలరావు, 8-15 కైలాసబాబ కైవ్వాల్: గీత్, 8-30 మర్మియా కేహే, 9 ఆంగ్లమున వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9 30 శాస్త్రీయసంగీతం, కె ఎస్ వారాయణస్వామి వీణ.

నిజాం నవాబు భవిష్యత్తు

కాళేశ్వర రావుగారి ప్రకటనపై విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 16 నిజాంరాజ్యానికి అధిపతిగా నైజామును ఉంచుకోవడానికి నిజాంరాష్ట్ర మహాసభకు ఎట్టి ఆక్షేపణ లేదంటూ నిజాంరాష్ట్ర మహాసభ అధ్యక్షులు అయ్యదేవర కాళేశ్వరరావు గారు ఇటీవల చేసిన ఇక్కడి ఒక పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, నిజాంరాష్ట్ర సెత్తం దారును గురించి తెలంగాణా ప్రజల తిరుగుబాటుగా మార్చడానికి కాళేశ్వరరావు గారికి ఏమి హక్కున్నదంటూ పంజాబ్ ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి యల్. జారాయణగారు ఇవాళ ప్రశ్నించారు.

పత్రికలకు ఒక ప్రకటనచేస్తూ, అందులో ఆయన ఇంకా ఇలా తెలిపారు నిజామును గద్దె దింపాలనీ, రాజప్రముఖుల పద్ధతిని రద్దు చేయాలనీ హైదరాబాదు ప్రజలు పోలీసు దర్యాబాటినుంచి ఏకధాటిగా కోరుతున్నారు రాజప్రముఖుల పద్ధతి రద్దును హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థగారు కూడ సమర్థించారు ఇటువంటి పరిస్థితులలో, ఇంతటి ప్రాముఖ్యమైన విషయాన్ని గురించి తొందరగా తెలంగాణా ప్రజల తరపున మాట్లాడడానికి కాళేశ్వరరావు గారికి ఏమి హక్కున్నదో గ్రాహ్యం కావడంలేదు"

ఆలందూరు తెలుగుసమితి

ఆలందూరు తెలుగుసమితి యాజమాన్యమున ఆలందూరు వి యం కోవిల వీధియందలి భజనమందిరమున ఈ నెల 18 వ తేదీ సా 6 గం. చిత్రప్రదర్శనం జరుగుతుంది

మదరాసు ధరల్సు

మదరాసు, సెప్టెంబరు 17:

బంగారం-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు వరకు 1-8 ఎడ్వర్టుబొమ్మ సెల్సుటాక్సుతో సహా రు. 58-10-0

పెటాబంగారు తులం రు. 88-4-0

నూప బంగారు రు 86-4-0

వీసువెండి తులం100 కి రెడి 158-0-0

చిల్లర ధర రు. 1-10-0

వెరుశనగ:

(581 పౌ॥ 1-కి ఎక్సుకోస్టా గిడ్డంగులు మెషీన్- సేల్సుటాక్సుతో సహా) రు. 227-0-0

వేరుశనగనూనె ఎక్సుమిల్లర్ బిలో8% (500పౌ) రెడి చిల్లరధర రు. 458-0-0

టెంకాయనూనె (87½ పౌనుల గల అంబుసూర్కు రు 82-0-9

ఎం.ఎస్ బ్రాండ్ డబ్బా 82-0-9

రాజా బ్రాండ్ రు. 81-12-9

ఆముదం

500 పౌనులు గల బారుల ఒకటికి తిరువత్తూరు రు 810-0-0

కేలూరు జాపిటర్ బ్రాండ్ 87½